జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :328 పేజీలు 8 వెల : 5 శనివారం 16 ఆగష్టు 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక
CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
ప్రకటనదారులకు విజ్ఞప్తి...
ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్
టారీఫ్
బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-
బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.


2లో..

హామీలన్నీ అమలు చేస్తున్నాం

అడబిడ్డల గౌరవం పెంచేలా చర్యలు

ఉచిత బస్సుతో మహిళలు ఎక్కడైనా ప్రయాణించే వీలు

స్త్రీశక్తి పథకానికి జెండా ఊపిన సిఎం చంద్రబాబు

# సూపర్ సిక్స్ .. సూపర్ హిట్



## విజయవాడ రాజ్‌భవన్‌లో ఎట్‌హోమ్

**సిఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ హాజరు**

విజయవాడ: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా విజయవాడలోని రాజ్ భవన్‌లో శుక్రవారం సాయంత్రం ఎట్ హోమ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు- ఆయన భార్య అన్నా లేజినోవా దంపతులు హాజరయ్యారు. అలాగే ఐటీ-, విద్య శాఖల మంత్రి నారా లోకేష్‌తోపాటు- పలువురు మంత్రులు పాల్గొన్నారు. పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు- వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్.. అతిథుల వద్దకు స్వయంగా వెళ్లి వారిని ఆత్మీయంగా పలకరించారు.



## తిరుమలలో పెరిగిన రద్దీ

తిరుమల: వారంతపు సెలవుల నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. వైకుంఠ క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు పూర్తిగా భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శ్రీవారి సర్వదర్శనానికి టోకెన్లు లేని భక్తులకు 24 గంటల సమయం పడుతుంది. వైకుంఠ క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు నిండిపోవడంతో భక్తులను ఆక్టోపస్ భవనం నుంచి తితిదే క్యూ లైన్లలోకి అనుమతిస్తోంది. స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు తితిదే సిబ్బంది అన్నప్రసాదాలు, నీరు, పాలు అందిస్తున్నారు.


2లో..

## మహిళలతోనే ఏదైనా సాధ్యం

మహిళా సాధికారితకు బాబుపెద్దపీట

చెల్లితో రాఖీ కట్టించుకోలేని జగన్ విమర్శలా

స్త్రీశక్తి పథకం ప్రారంభోత్సవంలో లోకేశ్


2లో..

## ఎగువ నుంచి వరదను,బురదను భరిస్తున్నాం

అదే వృధానీటిని వాడుకుంటే తప్పేంటి

రాయలసీమను సస్యశ్యామలం చేస్తాం

బనకచర్లతో ఎవరికీ నష్టం లేదన్న చంద్రబాబు


2లో..

## సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

ఆలోచనలో స్పష్టత .. అమలులో పారదర్శకత

రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యంతో పరిపాలన

అధికారం చేపట్టగానే ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం

ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలకు పెద్దపీట

3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం

25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ

తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు

డ్రగ్స్‌పై దాడితో యువతను మత్తు నుంచి విముక్తి చేస్తున్నాం..

గోల్కొండ కోటలో త్రివర్ణ పతకాం ఎగురేసిన సిఎం రేవంత్


2లో..

## ఆగివున్న ట్రాక్టర్‌ను ఢీకొన్న బస్సు

ప్రమాదంలో పదిమంది దుర్మరణం


2లో..

## రెండేళ్ల పాలనలో అప్పులు..పన్నులు

రేవంత్ సర్కార్‌పై హరీష్ రావు విమర్శలు


2లో..

## శూన్యం నుంచి సునామిని సృష్టించిన కేసీఆర్

ఉద్యమ నిర్మాణం ఆశామాషీ వ్యవహారం కాదు

ప్రజా యోధుడు పుస్తకావిష్కరణలో కెటిఆర్

కాంగ్రెస్, కమ్యూనిస్టు, బీజేపీ వంటి జాతీయ పార్టీలు, తెలుగుదేశం, డీఎంకే వంటి ప్రాంతీయ పార్టీలు మాత్రమే ఇవాళ నిలదొక్కుకున్నాయి. కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు, ప్రపంచమంతా కుగ్రామంగా మారుతుంటే, సరిహద్దులు చెరిగిపోతుంటే ఇంకా ప్రాంతీయ తత్వాలు ఏమిటని విమర్శించారు.


2లో..

## రాహుల్‌కు కనీస అవగాహన లేదు

ఓట్ల చోరీ జరిగితే బిజెపి సీట్లు ఎందుకు తగ్గుతాయి

ఇండియా కూటమి సీట్లు ఎలా పెరిగాయి

తెలంగాణ, కర్నాటకలో కాంగ్రెస్ ఎలా గెలుస్తుంది

కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# శూన్యం నుంచి సునామిని సృష్టించిన కేసీఆర్

హైదరాబాద్: శూన్యం నుంచి సునామిని సృష్టించిన నాయకుడు కేసీఆర్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ–ఆర్ ప్రశంసించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను భారత పార్లమెంట్‌కు చేరేలా ఉద్యమ నిర్మాణాన్ని చేయడం ఆషామాషీ వ్యవహారం కాదు. 'తల్లికి జన్మనిచ్చిన తనయుడు ఇతడు' అని గోరటి వెంకన్న కేసీఆర్‌ను ప్రశంసించడం ఏమాత్రం అతిశయోక్తి కాదు అని కేటీఆర్ అన్నారు. మహేంద్ర తోటకూరి రచించిన ప్రజా యోధుడు పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆవిష్కరించి మాట్లాడారు.



2004లో భారతదేశానికి తిరిగి వచ్చి ఉద్యోగం చేస్తూనే 2006 వరకు జయశంకర్ సార్, విద్యాసాగర్ సార్, కేసీఆర్‌తో గడిపే అవకాశం దక్కింది. ఈ రెండు సంవత్సరాల కాలంలో చాలా అనుమానాలు, సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కలిగింది. పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు, చరిత్రలో జరిగిన అంశాలపై అవగాహన పెంచుకున్నాను. రాష్ట్రం సాధించిన తర్వాత ఎవరైనా ఏదైనా మాట్లాడవచ్చు, కేసీఆర్ ఏం చేశాడని కొట్టిపారేయవచ్చు. కానీ 25 ఏళ్ల కిందటి పరిస్థితి మాత్రం ఇలా లేదు. ఆ రోజు కేంద్రంలో వాజపేయి నేతృత్వంలో ఎన్డీఏ అధికారంలో ఉంది. ఎన్డీఏ కన్వీనర్‌గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలంగాణ బద్ధ వ్యతిరేకి చంద్రబాబునాయుడు ఉన్నారు. మరోవైపు తెలంగాణ దుర్భర పరిస్థితికి కారణమైన వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఉంది. ఆ రోజుల్లో కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ చాలా బలంగా ఉండేవి. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం ఒక పార్టీ పెట్టి, రాజకీయ శక్తిగా ప్రజల ఓట్లను ఆయుధంగా చేసుకొని పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును పాస్ చేయించుకొని రాష్ట్రాన్ని సాధించుకుంటామని చెప్పడం దుస్సాహసం అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు, బీజేపీ వంటి జాతీయ పార్టీలు, తెలుగుదేశం, డీఎంకే వంటి ప్రాంతీయ పార్టీలు మాత్రమే ఇవాళ నిలదొక్కుకున్నాయి. కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు, ప్రపంచమంతా కుగ్రామంగా మారుతుంటే, సరిహద్దులు చెరిగిపోతుంటే ఇంకా ప్రాంతీయ తత్వాలు ఏమిటని విమర్శించారు. పదవి రాకపోతే తెలంగాణ నినాదాన్ని ఎత్తుకుంటారు, పదవి రాగానే ఆ జెండాను పక్కన పెడతారన్న అపనమ్మకం తెలంగాణ సమాజంలో బలంగా ఉండేది. అలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్, టీ–డీపీ, బీజేపీలను తట్టుకొని పార్టీ పెట్టి, రాజకీయ లక్ష్యాలను సాధించాలంటే ఎంత కష్టమో, గమ్యం తెలియని ప్రయాణం ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకోండి. 2001 నుంచి 2014 వరకు ఆయన పడ్డ కష్టం ముందు ఇప్పుడు మనం ఎదుర్కొంటు–న్న కష్టం ఏమాత్రం కాదు. ఎన్నో ప్రతికూల శక్తులు అడ్డంగా ఉన్నప్పుడు, దుర్మార్గమైన రాజకీయ వ్యవస్థ పార్టీని చిదిమివేయాలని చూస్తున్నప్పుడు, తెలంగాణను నడిపే సమర్థత ఉందా అని మనల్ని అవహేళన చేస్తున్నప్పుడు కేసీఆర్ ఒక్కరే తెలంగాణ కోసం నిలబడ్డారు. మన భాష, మన యాసను సినిమాల్లో జోకర్లకు, విలన్లకు మాత్రమే ఉపయోగించారు. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం కొట్లాడాలంటే తెగింపు కావాలి. కలిసి వచ్చే కాలానికి నడిచొచ్చిన కొడుకులా కేసీఆర్ తెలంగాణ కోసం ఉద్యమించారు. ఎన్నో ఎదురుదెబ్బలు తగిలినా ఏ రోజు నమ్మకాన్ని కోల్పోకుండా, ప్రజల మీదనే భారాన్ని ఉంచి, దేవుడి ఆశీర్వాదంతో తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ కొనసాగించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్తున్న తాను తిరిగి తెలంగాణ
గడ్డ మీదనే కాలు పెడతానని చెప్పాలంటే దానికి ఎంతో గుండె ధైర్యం కావాలి. 'నేను ఎత్తిన జెండా దించితే రాళ్లతో కొట్టి చంపండి' అని 2001లో జరిగిన సింహగర్జనలో కేసీఆర్ ప్రజలకు చెప్పారు అని కేటీ–ఆర్ గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీ–లతో హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ–అమలు చేయని నేటి రాజకీయ నాయకుల మధ్య అలాంటి మాటను ఊహించలేం. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని చెప్పే గుండె ధైర్యం కేసీఆర్‌కు మాత్రమే ఉంది. తెలంగాణ వచ్చాక ఒక అకుంఠిత దీక్షతో రాష్ట్రాన్ని పునర్నిర్మించారు. పల్లెల్లో ఏమేమి ఉండాలో ఆలోచించిన ఒకే ఒక్క నాయకుడు భారతదేశంలో కేసీఆర్ అని గుర్తు చేశారు.

# మహిళలతోనే ఏదైనా సాధ్యం

విజయవాడ: అద్భుతాలన్నీ మహిళలతోనే సాధ్యమవుతాయని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ అన్నారు. మహిళలకు సాధికారత కల్పించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడేదని కొనియాడారు. ఆవకాయ పెట్టాలన్నా.. అంతరిక్షంలోకి వెళ్లాలన్నా.. అది మహిళలతోనే సాధ్యమవుతుందని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని పేర్కొన్నారు. మహిళల పేరిట ఇళ్ల పట్టాలు, సంక్షేమ పథకాలు అమలు చేసింది సీఎం చంద్రబాబేనని చెప్పారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసిందీ సీఎం చంద్రబాబే అని వెల్లడించారు. మహిళలను అన్ని విధాలా అభివృద్ధి చేసేలా చంద్రబాబు చర్యలు తీసుకున్నారని వివరించారు.

మహిళలను కించ పరిచేలా సీరియళ్లు, చిత్రాలు రాకుండా చట్టాన్ని తీసుకురావాలని తాను ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్త్రీ శక్తి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు– మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. మహిళలకు ప్రత్యేక వర్సిటీ– ఏర్పాటు– చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతోందని గుర్తు చేశారు. కొంత మంది మహిళలను కించపరిచేలా మాట్లాడుతున్నారంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు లోకేష్. అసెంబ్లీ సాక్షిగా తన తల్లిని అవమానించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సొంత చెల్లితో రాఖీ కట్టించుకోని అన్న.. మహిళల గురించి మాట్లాడుతున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మండిపడ్డారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తోలు తీస్తామని హెచ్చరించారు మంత్రి లోకేష్. గతంలో మద్యపాన నిషేధం చేస్తానని ఓ రాక్షసుడు చెప్పాడన్నారు. కానీ.. జే బ్రాండ్స్ తీసుకొచ్చి ప్రజల ప్రాణాలు తీశారంటూ గత వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. తల్లి, చెల్లిని పట్టించుకోని వ్యక్తి.. ఇతర మహిళలకు న్యాయం చేస్తారా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తల్లి మీద కేసు గెలిస్తే.. సంబరాలు చేసుకున్నారంటూ జగన్‌పై మంత్రి లోకేష్ నిప్పులు చెరిగారు. తల్లి, చెల్లికి న్యాయం చేశాకే తన గురించి మాట్లాడాలని వారిని కోరుతున్నానంటూ వైసీపీ అగ్రనాయకత్వానికి లోకేష్ క్లియర్ కట్‌గా స్పష్టం చేశారు. భూమి కంటే ఎక్కువ భారం మోసేది మహిళలేనన్నారు. మహిళల అభ్యున్నతికి పాటు– పడుతున్నది టీడీపేనేనని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తిలో సగం వాటా అమలు చేసింది కూడా టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆరే అని గుర్తు చేశారు.

# రాహుల్‌కు కనీస అవగాహన లేదు

హైదరాబాద్: ఓట్ల చోరీకి, భాజపాకు ఏం సంబంధమని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. తాము ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా అని నిలదీశారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడలో భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా'ర్యాలీలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుతో కలిసి బండి సంజయ్ పాల్గొన్నారు. ఓట్ల చోరీ జరిగితే.. ఇండి కూటమికి 230 ఎంపీ సీట్లు– వచ్చేవా? భాజపాకు 240 ఎంపీ సీట్లు– మాత్రమే ఎందుకు వస్తాయన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారిందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో తిరంగా ర్యాలీలు ఘనంగా నిర్వహించారని మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖత్వంతో జెండాలు ఎగురవేయనీయ లేదని ఆయన మండిపడ్డారు. ప్రధాని మోదీ వచ్చిన తరువాత ప్రతి ఒక్కరూ జెండా ఎగురవేసే కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ప్రధాని మోదీ ఆలోచన అని పేర్కొన్నారు. మోదీ పాలనకు ముందు పరిస్థితి.. ఆ తర్వాత ఏమిటనేది ప్రజలు చూస్తున్నారని చెప్పారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నారంటూ ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. రెండు రాజ్యాంగాలు అవసరం లేదంటూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోరాటం చేశారని వివరించారు. ఓట్లు– గల్లంతు విషయంలో ఎన్నికల సంఘానికి, బీజేపీకి, ప్రధాని మోదీకి ఏం సంబంధమంటూ ఆయన ప్రశ్నించారు దీనిపై ఫిర్యాదు చేస్తే.. ఈసీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల సంఘాన్ని తాము మేనేజ్ చేసేలా ఉంటే 240 ఎంపీ సీట్లకు ఎందుకు పరిమితమవుతామంటూ ప్రతిపక్షాలను బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఒక్క ఇంట్లోనే 300 ఓట్లు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ వాళ్లు 60 ఏళ్ళు దేశాన్ని దోచుకున్నారని.. దీనిపై తాము మీరు రిగ్గింగ్ చేశారని ఎప్పుడైనా అన్నామా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యవహారంతో కాంగ్రెస్ పార్టీ కుక్కలు చింపిన విస్తరి అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్‌లో మీ పార్టీని నమ్మరని.. అక్కడ గెలిచేది బీజేపీనే అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇక మార్వాడీలు గో బ్యాక్ అనేది కొంతమంది కమ్యూనిస్టులు, కాంగ్రెస్,
బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలతో కలిసి నేతలు ఆడుతున్న నాటకమని ఆయన అభివర్ణించారు. గుజరాతీలు, మార్వాడీలు సంపద దోచుకునేందుకు రాలేదన్నారు. వారు వ్యాపారాలు చేసుకుని రాష్ట్ర సంపదను పెంచేందుకు వస్తున్నారని వివరించారు. దమ్ముంటే నగరంలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల గురించి మాట్లాడాలంటూ రాజకీయ పార్టీలకు ఆయన సవాల్ విసిరారు. వాళ్ళ వల్లే బాంబు పేలుళ్లు జరుగు తున్నాయని ఆరోపించారు. మైనారిటీ–లు.. అన్ని వృత్తులలోని బీసీల పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్వాడీలు ఎవరి ఉత్పత్తులు దోచుకోవడం లేదని పేర్కొన్నారు. ఇది ఒక కుట్ర అని ఆయన అన్నారు. హిందూ సమాజం జాగృతం అవుతుందని.. ఆ క్రమంలో రోహింగ్యాలు గో బ్యాక్ అని తాము అంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

# సూపర్ సిక్స్ ..సూపర్ హిట్

విజయవాడ: 'సూపర్ సిక్స్' హామీల్లో భాగంగా ఏపీలో కూటమి ప్రభుత్వం మరో కీలక హామీని నెరవేర్చింది. విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్ద ఏర్పాటు– చేసిన కార్యక్రమంలో 'స్త్రీశక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. విజయవాడలో స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణాన్ని సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించే ముందు మాట్లాడారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్రమే తమ లక్ష్యమన్నారు. ఆడబిడ్డల గౌరవం పెంచేందుకు ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. ఆడబిడ్డలకు మంచి చేశామనే తృప్తి కలుగుతోందన్నారు. రాష్ట్రమంతా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పారు. ఈ పథకం ద్వారా 2.64 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రజల ఆశీర్వాదం ఉన్నంత కాలం దూసుకెళ్తామన్నారు. ఈరోజు గర్వంగా చెబుతున్నా సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది. రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. వైకాపా పాలనలో ప్రజలు ఐదేళ్ల పాటు– నవ్వడమే మరిచిపోయారు. ఇంటా, బయట ప్రజలకు ఆనందం లేకుండా పోయింది. ఆడ బిడ్డలకు మహర్దశ వచ్చే వరకు అండగా ఉంటాం అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు స్త్రీ శక్తి పథకానికి శ్రీకారం చుట్టాం.



మహిళలకు మేలు చేస్తున్నామన్న తృప్తి కలుగుతోంది. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించాం. మహిళా సాధికారిత కోసమే డ్వాక్రా, మెప్మా సంఘాలు ఏర్పాటు– చేశాం. ఆర్టీసీ కండక్టర్లుగా తొలుత మహిళలను తీసుకున్నది మేమే. మహిళలు త్వరలో ఆర్టీసీ డ్రైవర్లుగా కూడా రావాలని కోరుకుంటున్నామని అన్నారు. ఉచిత బస్సు వల్ల 2.62 కోట్ల మంది మహిళలకు లబ్ధి కలుగుతుంది. రాష్ట్రంలో 64 లక్షల మందికి పింఛను ఇస్తున్నాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' ఇస్తున్నాం. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం. మనసుంటే మార్గం ఉంటుందని నిరూపించామని సీఎం చంద్రబాబు అన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, ఆలయ దర్శనం.. ఇలా ఏ పనిమీద అయినా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఇకపై ఉచితంగా ప్రయాణించవచ్చు. ఐదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించే స్త్రీశక్తి పథకం ఇవాల్టి నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. స్త్రీశక్తి పథకం.. పేద, దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి కుటు–ంబాలకు ఆర్థికంగా మేలు చేయనుంది. నిత్యం ఉద్యోగాలు, ఉపాధి నిమిత్తం బస్సుల్లో రాకపోకలు జరిపే మహిళలకు ఇకపై ఛార్జీల భారం ఉండదు. ఇంటర్మీడియట్ నుంచి ఉన్నత విద్య వరకు చదువుకునే విద్యార్థినులు బస్ పాస్‌లు కొనాల్సిన అవసరం లేకుండానే బస్సుల్లో రాకపోకలు సాగించవచ్చు. మహిళా రైతులు, వ్యాపారులు, కూలీ చేసుకునేవారు.. తమ గ్రామాల నుంచి దగ్గరలోని పట్టణాలకు ఉచితంగా ప్రయాణించడం ద్వారా ఛార్జీల రూపంలో ఖర్చు మిగులుతుంది. తిరుపతి, అన్నవరం, శ్రీశైలం, సింహాచలం, ద్వారకాతిరుమల, శ్రీకాళహస్తి. విజయవాడ కనకదుర్గమ్మ వంటి ప్రధాన ఆలయాలకు వెళ్లాలనుకున్నా బస్‌ఛార్జీల భారం కారణంగా వెళ్లలేనివారే అధికం. ఇకపై ఇటు–వంటి కుటు–ంబాల్లో మహిళలకు బస్‌ఛార్జీల భారం లేకపోవడంతో.. తక్కువ ఖర్చుతో ఆలయాలకు వెళ్లివచ్చేందుకు అవకాశం ఏర్పడుతోంది. మొత్తంగా స్త్రీశక్తి పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి నెలకు సగటున రూ.4 వేల వరకు ఆర్థికంగా మేలు కలుగుతుందని అంచనా. ఐదు రకాల బస్సుల్లో శుక్రవారం సాయంత్రం నుంచి స్త్రీశక్తి పథకం అమల్లోకి వస్తుంది. అప్పటి నుంచి మహిళలకు జీరో ఫేర్ టికెట్లు– జారీచేస్తారు. మహిళలకు ఇచ్చే టికెట్లపై స్త్రీశక్తి పథకం అని ఉంటుంది. ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణిస్తున్నారు.. ప్రయాణ ఛార్జీ ఎంతో ఉంటుంది. ఆ సొమ్మును ప్రభుత్వం రాయితీగా ఇస్తుందని.. ప్రయాణికురాలు చెల్లించాల్సింది సున్నా అని ఉంటుంది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ– ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం చేయవచ్చు. కార్యక్రమంలో డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# ఆగివున్న ట్రాక్టర్‌ను ఢీకొన్న బస్సు

## ప్రమాదంలో పదిమంది దుర్మరణం

కోల్‌కతా: స్వాతంత్ర్య దినోత్సవం రోజున విషాద ఘటన చోటు– చేసుకుంది. పశ్చిమ బెంగాల్‌లోని పుర్బా బర్ధమాన్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానిక జాతీయ రహదారి 19లోని నాలా ఫెర్రీ ఘాట్ వద్ద ఈ ఘటన చోటు– చేసుకుంది. శుక్రవారం వేకువజాము బర్ధమాన్ నుంచి దుర్గాపూర్ వెళ్తున్న ప్రైవేట్ ప్యాసింజర్ బస్సు ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వెనుక వైపు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 10 మంది ప్రయాణికులు మృతి చెందగా.. 35 మందికి గాయాలయ్యాయి. ప్రయాణికులంతా బిహార్ వాసులని తెలిసింది. వీరంతా గంగా నదిలో పవిత్ర స్నానాలు ఆచరించి తిరిగి వెళ్తున్నారు. ఈ ప్రమాద సమయంలో మొత్తం 45 మంది ప్రయాణికులు బస్సులో ఉన్నారు. చనిపోయిన వారిలో ఎనిమిది మంది పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నారు. అలాగే గాయపడ్డ వారిలో ఆరుగురు పిల్లలు ఉన్నారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు.. సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గావ్ జిల్లాలోనూ ఇవా(శుక్రవారం) ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ట్రక్కును కారు ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా.. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. బాగ్నాడి పోలీస్ స్టేషన్ పరిధి చిర్చారి గ్రామం సమీపంలో ఈ ఘటన చోటు– చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. 25 నుంచి 34 ఏళ్ల మధ్య వయస్సు గల ఏడుగురు స్నేహితులు.. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నుంచి అంతర్రాష్ట్ర పర్యటనకు బయలుదేరారు. ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న తర్వాత.. ఛత్తీస్‌గఢ్ మీదుగా ఒడిశాలోని పూరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కారు డ్రైవర్ నిద్రమత్తులో ఉండడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసుల దర్యాప్తులో తేలింది. డ్రైవర్ నిద్రలోకి జారుకోగానే వాహనం డివైడర్‌ను దూకి ఎదురుగా ఉన్న లేన్‌లోకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొట్టింది. దీంతో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్‌కు చికిత్స అందిస్తున్నారు.

# సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన



హైదరాబాద్:సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన అని, దీనికి చరిత్రే సాక్ష్యం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం అని చెప్పారు. ద్విముఖ విధానంతో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. తమ ఆలోచనలో స్పష్టత ఉందని, అమలులో పారదర్శకత ఉందన్నారు. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని తాము ఎంచుకున్నాం అని సీఎం చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. పోలీసుల గౌరవవందనం స్వీకరంచారు. అంతకుముందు అమరవీరులకు నివాళి అర్పించారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింది. మహాత్ముడి సారథ్యంలో బయట శతృవులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచాం. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేసిన ప్రసంగం కోట్ల మంది భారతీయులను ఐక్యం చేసి, లక్ష్యం వైపు నడిచేలా చేసింది. కేవలం ప్రసంగాలు ఇవ్వడంతోనే సరిపెట్టలేదు, ఆ దిశగా కార్యచరణ తీసుకుని దేశ పురోగతికి బలమైన పునాదులు వేశారు. దృఢమైన ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర దేశంగా భారత్‌ను నిలబెట్టడంలో గొప్ప రాజనీతిజ్ఞత ప్రదర్శించారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయ, పారిశ్రామిక, వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దారు. ఆ నాటి స్ఫూర్తిని, ఆ మహనీయుల వారసత్వాన్ని కొనసాగిస్తూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాలతో మేం పరిపాలన సాగిస్తున్నాం. స్వాతంత్ర్యం సిద్ధించే సమయానికి దేశం అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. శూన్యం నుండి మన ప్రయాణం మొదలైంది. శిఖరాలే లక్ష్యంగా సంకల్పం తీసుకుని మన పెద్దలు ఈ దేశాన్ని ముందుకు నడిపించారు. ఈ రోజు మనం చూస్తున్న ఆధునిక భారతం ఐదేళ్లలోనో, పదేళ్లలోనో సాధించిన విజయం కాదు. దీని వెనుక 79 ఏళ్ల కఠోర శ్రమ ఉంది. ఎందరో గొప్ప నాయకుల త్యాగం, చెమట, రక్తం ఉంది. ఈ సుదీర్ఘ ప్రస్థానం తర్వాతే నేడు
మనం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తున్నాం. వారు అందించిన ఈ ఘనమైన వారసత్వాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లడం మన ముందున్న కర్తవ్యం. ఆ బాధ్యత నిర్వర్తించడంలో నేను సదా సిద్ధంగా ఉంటాను. ఆ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని సీఎం రేవంత్ చెప్పారు. 2023 డిసెంబర్ 7న మేము బాధ్యతలు స్వీకరించగానే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకున్నాం. రైతులు, మహిళలు, యువత భవితకు పెద్దపీట వేశాం. సామాజిక తెలంగాణ ఆవిష్కరణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. కుల గణనతో బలహీనవర్గాల వందేళ్ల కలను నిజం చేశాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల నిరీక్షణకు తెరదించాం. ఇవి గొప్ప నిర్ణయాలు మాత్రమే కాదు.. అత్యంత సాహసోపేత నిర్ణయాలు కూడా. ఒక వైపు ప్రపంచ నగరాలతో పోటీ–పడే లక్ష్యాలు నిర్దేశించుకున్నాం. మరో వైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం. ద్విముఖ విధానంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. మా ఆలోచనలో స్పష్టత ఉంది, అమలులో పారదర్శకత ఉంది. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని మేం ఎంచుకున్నాం. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్ గా నిలబెట్టాం. సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన, దీనికి చరిత్రే సాక్ష్యం. 70 ఏళ్లుగా పీడీఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. ఈ రోజు ధనికులతో సమానంగా పేదవారు సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారు. ఇది కేవలం ఆకలి తీర్చే పథకం కాదు.. ఆత్మగౌరవాన్ని చాటి చెప్పే పథకం. ఈ పథకం అమలు తీరును నేను స్వయంగా పర్యవేక్షించా. ఆ రోజు వారి కళ్లలో కనిపించిన ఆనందం, ఆత్మగౌరవం నాకు శాశ్వతంగా గుర్తుంటుంది. రేషన్ కార్డు ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక. ఒక భరోసా.. భావోద్వేగం. ఆ భరోసా కోసం రాష్ట్ర ప్రజలు పదేళ్లు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూశారు. ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఆ ఎదురుచూపులకు పరిష్కారం లభించింది. ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. పాడుబడి, మూతబడిన రేషన్ షాపుల తలుపులు మళ్లీ తెరుచుకున్నాయి. పేదవాడి ఆశలు, ఆకలి తీర్చే భరోసా కేంద్రంగా నేడు గ్రామాల్లో రేషన్ షాపు పూర్వ వైభవాన్ని సంతరించుకుంది.

# రెండేళ్ల పాలనలో అప్పులు..పన్నులు

## రేవంత్ సర్కార్‌పై హరీష్ రావు విమర్శలు

సిద్దిపేట: మాజీ సిఎం కెసిఆర్ ప్రజలపై పన్నుల భారం దించితే.. సిఎం రేవంత్ రెడ్డి పెంచుతున్నారని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. రెండేళ్ల రేవంత్ పాలనలో ప్రజలపై అప్పులు, పన్నుల భారం మోపారని అన్నారు. సిద్దిపేటలోని తన క్యాంప్ కార్యాలయం లో హరీశ్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజల పై పన్నుల భారం పై హరీష్ రావు మండిపడ్డారు. ప్రజలపై పన్నులు వేయడం లేదని శాసనసభలో చెబుతున్నారని, అసలే ఆర్థిక మాంద్యం.. వరసగా రెండో నెల డిప్లేషన్ లో ఉందని తెలియజేశారు. తెలంగాణలో వరసగా ఇది రెండో సారి అని విమర్శించారు. పాలనలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయ్యిందని, రోజుకో పన్ను వేస్తూ ప్రజలకు షాక్ ఇస్తుందని మండిపడ్డారు. రెండు నెలల నుంచి ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్ మెంట్ లో రెండు వేల కోట్ల భారం పడిందని, గతంలో 100 సర్వీస్ టాక్స్ ను 200 లు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెహికిల్ సర్వీస్ టాక్స్ 400 నుంచి వన్ పర్సంటేజ్ కు పెంచారని, రోడ్ టాక్స్, మోటార్ సైకిల్ టాక్స్‌ను నాలుగైదు వేలకు పెంచారని అన్నారు. రెండు నెలల నుంచి పెనాల్టీల రూపంలో రెండు వేల కోట్ల భారం మోపారని ధ్వజమెత్తారు. గతంలో 7100 కోట్లు– టాక్స్ వసూలు అయితే.. ఈ ఏడాది 6900 కోట్లు– మాత్రమే వచ్చిందని చెప్పారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిందని, బడ్జెట్ 8000 కోట్లు– అంచనా వేశారని, ఇదేలా సాధ్యం అని హరీశ్ రావు ప్రశ్నించారు. అసెంబ్లీ లో
సుద్దపూస మాటలు మాట్లాడారని, వాస్తవంలో అన్ని పన్నుల పెంపు విధించారని చురకలంటించారు. పదేళ్ల బిఆర్ ఎస్ ప్రభుత్వంలో ట్రాన్స్పోర్ట్ లో టాక్స్ లు రద్దు చేశామని, పేదలకు సాయం చేశామని గుర్తు చేశారు. పేదలపై ఈ పన్నుల భారాన్ని ఈ ప్రభుత్వం తొలగించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ చర్యల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తాము పన్నులు తొలగిస్తే.. తమరు పన్నులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా మార్పు అని నిలదీశారు. ఆర్ అండ్ బి, పిఆర్ లో అన్యూటి మోడల్ లో రోడ్లు వేయాలని కుట్రలు చేస్తున్నారని, ప్రజలపై దొడ్డి దారిన భారం వేసి ఆ అప్పులు కడుతున్నారని, దీన్ని ఉపసంహరించుకోవాలని హరీశ్ రావు హెచ్చరించారు. పండగలు వస్తే పాపం.. పండగకు ముందు వారం, పండగ తరువాత వారం ఆర్టీసీ ఛార్జీలు డబుల్ చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పంచడం బంద్ చేసి, పెంచడం షూరు చేసిందని, మద్యం ధరలు రెండు సార్లు పెంచారని చెప్పారు. ప్రతి గ్రామానికి మద్యం షాపులు తెరుస్తున్నారని, భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు కూడా రేపో మాపో పెంచుతారని జోస్యం చెప్పారు. పేద ప్రజల రక్తమాంసాలు పీలుస్తారా అని ఢిల్లీకి డబ్బుల సంచులు మోయడం తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. తమ ఆర్ఆర్ టాక్స్ వల్ల రాష్ట్రంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ తగ్గిందని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## ప్రభుత్వ కార్యాలయల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**కౌతాలం ఉదయం న్యూస్**



ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది తహసిల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక పోలీస్ స్టేషన్లో సచివాలయంలో ప్రభుత్వ పాఠశాలలో అధికారులు నాయకులు జెండా ఆవిష్కరణ చేశారు. వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలం వారి అడుగుజాడల్లో నడుస్తూ మార్గదర్శకులుగా అవ్వాలని వారు సూచించారు.స్వాతంత్ర్య కోసం పోరాటం చేసిన జాతీయ నాయకులు గురించి వివరించారు. అనంతరం ఎందరో మహానుభావులు త్యాగ ఫలితమే మనకు స్వాతంత్ర్య వచ్చింది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమరేష్ ,వైస్ ఎంపీపీ బుజ్జీ స్వామి,కో - ఆప్షన్ మెంబర్ మబుసబ్ , ఎంపిడిఓ విజయ్ కుమార్, డిప్యూటీ ఎంపిడిఓ రాజశేఖర్ , పంచాయతీ కార్యదర్శి జి. ప్రకాశం, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, విలేకరులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హుటాహుటిన ప్రమాదం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్ళగడ్డ:- జాతీయ రహదారిపై శుక్రవారం నాడు తెల్లవారుజాము రెండు ప్రవేట్ ట్రావెల్స్ బస్సులు ఢీకొని ముగ్గురు వ్యక్తులు మరణించారు 15 మందికి గాయాలయ్యాయి సమాచారం అందిన వెంటనే,ఆళ్ళ గడ్డ:- డి.ఎస్.పి.కె ప్రమోద్,ఆళ్ళగడ్డ గ్రామీణ సీఐ మురళీధర్ రెడ్డి ఎస్ఐలు ఆళ్లగడ్డ గ్రామీణ ఎస్సై వరప్రసాద్ ఉయ్యాలవాడ ఎస్సై రామిరెడ్డిలు మరియు సిబ్బంది హుటాహుటిన ప్రమాదం జరిగిన ప్రాంతానికివెళ్లి గాయపడిన వారిని హుటాహుటిన ఆళ్లగడ్డ నంద్యాల కర్నూలు ఆసుపత్రులకు అంబులెన్స్ లో తరించారు. ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం లేకుండా ట్రాఫిక్ ని పునరుద్ధరించారు. ఆళ్ళగడ్డ రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. గాయపడిన వారికి మరియు మరణించిన బంధువులకు వారందరికీ సమాచారాన్ని అందించారు.

## నారాయణ పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**




స్థానిక ఆదోని నారాయణ పాఠశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమమును, నారాయణ పాఠశాల ఏజీఎం రమేష్ కుమార్ గారి అధ్యక్షతన, ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మీ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ కె. ఈరన్న గారు పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం అనేక మంది ప్రాణ ధన మాన త్యాగ ఫలితంగా వచ్చిందని, అలాంటి దేశాన్ని మనమందరం గౌరవించాలని, విద్యార్థులందరూ క్రమశిక్షణతో ఉండాలని అలా ఉంటే నేటి బాలలే రేపటి పౌరులు అవుతారని తెలియజేశారు. తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, ఈరోజుకి బ్రిటిష్ వాళ్ళ సంకెళ్ల నుండి విముక్తి పొంది 79 సంవత్సరాలు అయిందని, భారతదేశంలో ఉండే ప్రజలందరూ స్వేచ్ఛ సమానత్వ సౌభ్రాతృత్వం తో కలిసి మెలిసి ఉండాలని, ప్రతి ఒక్కరూ దేశంలో శాంతి భద్రతను నెలకొల్పాలని అలా చేసినప్పుడే మన దేశానికి నిజంగా స్వాతంత్రం వచ్చినట్లు అవుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు దేశ నాయకుల వేషాధారణను ధరించి అందర్నీ ఆశ్చర్యపరిచారు, పలువురు ఉపాధ్యాయులు దేశ స్వతంత్రం గురించి స్పీచెస్ కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు మిగతా సిబ్బంది అందరూ పాల్గొని విజయవంతం చేశారు.

## శుక్రవారం ఆగస్టు 15 తారీకు

**ఉదయం న్యూస్ వనపర్తి**



,79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగావనపర్తి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు వనపర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు రాము తెలపడం జరిగింది మొదటగా మాత్మ గాంధీ కి పూలమాలేసి నివాళులు తెలపడం జరిగింది ఈరోజు శ్రీ శ్రీ కన్యకా పరమేశ్వరి అలయంలో 79 వ స్వాతంత్రం జెండా ఆవిష్కరణ ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు ఘనంగావేయడం జరిగింది. ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు బచ్చు రామ్ మాట్లాడుతూ ఆర్యవైశ్య సోదరులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది మనకు స్వాతంత్రం రాకముందు ప్రజలు కష్టాలు పడ్డారు చిత్రహింసలకు గురి చేశారు అప్పుడు గాంధీ మహాత్ముడు దేశ స్వాతంత్రం కొరకు ఎన్నో ఉద్యమాలు చేసి క్విట్ ఇండియా ఉద్యమం చేసి స్వాతంత్రం తెచ్చిన గాంధీ మహాత్ముడు వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునివ్వడం జరిగింది ఈరోజు మరి అదేవిధంగా రజాకార్లు మన దేశం మీద రజాకర్ మనహిందువుల పైన చేస్తున్న రు కాబట్టి ప్రతి ఒక్కరు ఐక్యతను ఉండాలని కోరడం జరిగింది దాదాపు వనపర్తి లో ఆర్యవైశ్యులు పదివేల జనాభా ఉన్నారు ఆర్యవైశ్యులు వనపర్తిలో ఒక తాటి పైకి వచ్చిమన యొక్క అమ్మవారి గుడి కాపాడాలకోర్ డం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి గౌరవ అధ్యక్షులు వనపర్తి పట్టణ అధ్యక్షులు నాగబంది యాదగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు పూరి బాలరాజు యువజన సంఘం బచ్చు వెంకటేష్ మహిళా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు పిన్నం వసంత వర్తకసంఘం అధ్యక్షుడు సుమన్ ఆవుపా కలకొండ శీను పెద్ద ఎత్తున ఆర్యవైశ్యలు మహిళలు పాల్గొనడం జరిగింది పాల్గొనడం జరిగింది

## కానిస్టేబుల్ అమరేశ్వర్ రెడ్డిని సన్మానించిన మంత్రి

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



మైదుకూరు సబ్ డివిజన్ ఐడి పార్టీలో పనిచేస్తున్న ఏఎస్ఐ భూపాల్ రెడ్డి, కానిస్టేబుల్ అమరేశ్వర్ రెడ్డి విధి నిర్వహణలో ప్రతిభ కనపరిచినందుకు రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ , చెరుకూరి శ్రీధర్, ఎస్పీ అశోక్ కుమార్ ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ అమరేశ్వరుడిని మంత్రి ఫరూక్ చేతుల మీదుగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్ఐ భూపాల్ రెడ్డి కానిస్టేబుల్ అమరేశ్వర్ రెడ్డి లు మాట్లాడుతూ మేము కష్టపడినందుకు తగిన ఫలితం అందిందని వారు సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి ,కలెక్టర్ ,ఎస్పీ గారి చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకోవడం మాకు చాలా గర్వంగా ఉందని జరగబోయే రోజుల్లో మరింత రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తామని వారు పేర్కొన్నారు వారు మంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకోవడం పట్ల వారి సహచర మిత్ర బృందమంతా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**ప్రభుత్వ కార్యాలయాల వద్ద, పాఠశాలల వద్ద ఘనంగా పంద్రాగస్టు వేడుకలు.**

**సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన చిన్నారులు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల అన్ని ప్రభుత్వ కార్యాలయాల యందు,ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల యందు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు అధికారులు 79 వ స్వాతంత్ర వేడుకలను శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు.తుగ్గలి తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ రవి,ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ రామాంజనమ్మ, ఎంపీపీ గౌరవ సలహాదారులు హనుమంతు, తుగ్గలి పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ బాల నరసింహులు, తుగ్గలి ప్రాథమిక వైద్యశాల నందు వైద్యాధికారులు కిరణ్, అమర్నాథ్ లు,నోవి కాన్సెప్ట్ స్కూల్ నందు హెడ్మాస్టర్ తిప్పయ్య, సాధన స్కూల్ నందు మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు లు తోటి సిబ్బందితో కలిసి 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎంతోమంది పోరాటయోధుల ప్రతిఫలమే స్వాతంత్రం అని వారు తెలియజేశారు. స్వాతంత్రం కోసం పోరాడిన యోధులను,వీరనారీ మణులను ఎన్నటికీ మరవ కూడదని వారు తెలియజేశారు.దేశ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు తెలియజేశారు.అదే విధంగా పలు పాఠశాలల యందు విద్యార్థులు పోరాట యోధుల గురించి ప్రసంగించారు. అదేవిధంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. నువ్వు ఈ పాఠశాల యందు ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. పలువురు చిన్నారులు కృష్ణ,గోపిక వేషధా రణతో అలరించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ఎంపీడీవో కార్యాలయ

## ఫేస్, టాప్ మైండ్ విద్యాసంస్థల్లయాజమాన్యపై క్రిమినల్ కేస్ నమోదు చేయాలి.

**విద్యార్థులకు వెంటనే విద్యను కొనసాగించాలి**
**జిల్లా అధ్యక్షుడు ఎద్దు,రాహుల్**

**బ్రహ్మంగారిమఠం (ప్రొద్దుటూరు) ఉదయం ప్రతినిధి**




ప్రొద్దుటూరు పట్టణంలోని ఫేస్ ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులను మోసం చేసింది, ఆ కళాశాల యాజమాన్యం ఆర్థిక విభేదాలు వలన ఫేస్ కళాశాలను బోర్డులు తిప్పేసారు దీని వలన విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుంది,విద్యార్థుల తల్లిదండ్రులు అయోమయంలో ఉన్నారు, కావున కళాశాలను యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, విద్యార్థులను వెంటనే విద్యను కొనసాగించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (SFI) గా డిమాండ్ చేస్తున్నా, ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎద్దు రాహుల్ మాట్లాడుతూ. ప్రొద్దుటూరు పట్టణంలోని ఫేస్,టాప్ మైండ్ విద్యాసంస్థలు ఫేస్ ఇంటర్మీడియట్ కళాశాల గత రెండు సంవత్సరాల నుంచి నీట్,ఐఐటి వంటి విద్యను అందిస్తామని చెప్పేసి జిల్లా వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారు, ఫేస్ కళాశాలను ప్రొద్దుటూరులో ప్రారంభించడం జరిగింది, కానీ ఆ ప్రారంభంలో బాలికలకు వేరు వేరు క్యాంపస్ అని చెప్పి ఇప్పుడు కో- ఎడ్యుకేషన్ అని నిర్వహిస్తున్నారు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు, ఇప్పటివరకు 180 మంది విద్యార్థినీ విద్యార్థులు ఆ కళాశాలలో చదువుతున్నారు, ఇప్పటికీ వరకు రెండు క్యాంపస్లో ఏర్పాటు చేయడం జరిగింది, అదేవిధంగా ఏ క్యాంపస్లలో కూడా ఇంటర్ బోర్డ్ ప్రభుత్వ విద్యా విధానాలకు అనుగుణంగా నిర్వహించడం లేదు,ఆ కళాశాలలో ఎటువంటి సరైన మౌలిక సదుపాయాలు లేవు, ఆ కళాశాల యజమాన్యంలు డాక్టర్ జిలాని భాష, డాక్టర్ శంకర్ రెడ్డి ఇద్దరూ పొద్దుటూరులో డాక్టర్లుగా పని చేస్తున్నారు, డాక్టర్లుగా ఉంటు మరోవైపు ఫేస్ ఇంటర్మీడియట్ విద్యాసంస్థలను విద్యా విధానాలకు వ్యతిరేకంగా కళాశాలను ఏర్పాటు చేయడమే కాకుండా, ప్రొద్దుటూరు ప్రాంతంలో ఉన్న విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులను డబ్బులు వసూలు చేస్తూ మోసం చేసి కళాశాలను నిర్వహిస్తున్నారు, గత కొంత కాలంగా వారి భాగస్వాములు మధ్య ఆర్థిక విభేదాలు జరుగుతూ కళాశాలను పట్టించుకోకుండా పోవడం, వారి గొడవ అంతర్గతంగా కాకుండా బహిరంగను కూడా వ్యవహారం పోలీస్ స్టేషన్ వరకు చేరుకుంది, వీరి వలన అక్కడ చదివే విద్యార్థుల బంగారు భవిష్యత్తు నాశనం అవుతుంది, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి వారు విద్యాసంస్థలు నడపడం చాలా దారుణమని, వీరి వల్ల జిల్లాలో ఉన్న మిగతా విద్యాసంస్థలు చెడ్డ పేరు వస్తుంది, ఇప్పటికైనా స్థానిక జిల్లా అధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారులు RIO
గారు ఫేస్ టాప్ మైండ్ విద్యాసంస్థల యాజమాన్యం పైన విచారణ జరిపి వారిపై
చర్యలు తీసుకోవాలని,
అదేవిధంగా ఫేస్ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు న్యాయం చేయాలని వెంటనే అక్కడ చదివే విద్యార్థులకు విద్యను కొనసాగించే విధంగా చూడాలని, భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని తెలియజేస్తున్నాం, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు

## జోగులాంబ గద్వాల్ జిల్లా లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా

**ఉదయం న్యూస్ వనపర్తి**



జెండా ఆవిష్కరించి, వందనం స్వీకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏపి జితేందర్ రెడ్డి (ఢిల్లీ ప్రత్యేక అధికార ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వం మరియు సలహాదారు క్రీడా వ్యవహారాలు) పాల్గొని జాతీయ జెండాను ఏగురవేసారు...'తెలంగాణ రైసింగ్ %-% 2047 విజన్' తో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న ప్రభుత్వం.
గద్వాల్ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అందరం కంకణబద్ధులం కావాలి.
ప్రగతి బాటలో అందరం కలిసికట్టుగా నడవాలి.పరేడ్ మైదానం ప్రాంగణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఏపి జితేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందనం స్వీకరించారు. కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కృష్ణమోహన్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ ,జిల్లా పోలీసు అధికారి పాల్గొన్నారు.
ఏపి జితేందర్ రెడ్డి ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ు భారత స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నాను. తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలోనే కాకుండా, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ రైసింగ్ 2047 విజన్' ఆధారంగా అభివృద్ధి పథంలో దృఢంగా ముందుకు సాగుతోంది. ఈ విజన్లో పేదల సంక్షేమం, సమగ్ర ప్రజా పాలసీలు, ప్రపంచ స్థాయి మౌలిక వసతుల అభివృద్ధి, పారదర్శక సుపరిపాలన ు ఈ నాలుగు ప్రధాన లక్ష్యాలకు ప్రాధాన్యం ఇవ్వబడింది. ఈ లక్ష్యాల సాధనకు వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీ వంటి ముఖ్య విధానాలను ప్రభుత్వం ఇప్పటికే సిద్ధం చేసింది. ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్తులో తెలంగాణ రూపురేఖలను సమూలంగా మార్చ బోతుంది."ఆడబిడ్డల సాధికారత, రైతులకు రుణమాఫీ, నిరుపేదలకు సన్నబియ్యం, ఎస్సీ వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం, యువతకు ఉపాధి అవకాశాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, హైదరాబాద్కు అంతర్జాతీయ హంగులు ు ఇవన్నీ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కీలక కార్యక్రమాలు. గద్వాల్ జిల్లా సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కంకణబద్ధులం కావాలి.
అభివృద్ధి కొనసాగడానికి శాంతి భద్రతలు అత్యంత అవసరం. ఈ బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తున్న జిల్లా పోలీసు యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు. జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న తెలంగాణ ఉద్యమకారులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పాత్రికేయులు, మరియు ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను."రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరులకు ఘన నివాళులు అర్పించారు.చివరిగా ఏపి జితేందర్ రెడ్డి "జిల్లా ప్రగతికి అందరం పునరంకితమై, రాష్ట్రాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్దాం" అంటూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.
కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు, పాత్రికేయులు మరియు జిల్లా ప్రజలు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను సాధించాలి

**రాయచోటి, ఆగస్టు 15: (ఉదయంప్రతినిధి )**



స్వాతంత్రం సాధన కోసం తమ ప్రాణాలను త్యాగం చేసి భావిభారతాన్ని అభివృద్ధి దిశలో పయనించేందుకు మహనీయులు ఆశించిన ఆశయాలను మనందరం సాధించాల్సిన బాధ్యత మన పైన ఉందని రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారుశుక్రవారం రాయచోటి నందలి స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండులో అత్యంత వేడుకగా... కన్నుల పండువగా ప్రారంభమైన 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.ఈ వేడుకలలో రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖామాత్యులు మరియు జిల్లా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉదయం 9.00 గం.లకు జాతీయ పథకాన్ని ఎగురవేశారు.ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ మసూదన్ రావు, ఆర్డీఓ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ఈ సదర్భంగా జిల్లా కలెక్టరు శ్రీధర్ చామకూరి, ఎస్పీ విద్యాసాగర్ నాయుడులతో కలిసి పెరేడ్ మైదానాన్ని రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖామాత్యులు మరియు జిల్లా మంత్రి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖామాత్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిప్రజలకు సందేశమిచ్చారు.అనంతరం వివిధ ప్లాటూన్లు మార్చ్ ఫాస్ట్ నిర్వహించాయి. కింద తెలిపిన ప్రభుత్వ శాఖలు తాము చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను శకటాల ద్వారా ప్రదర్శించి సంబంధిత వివరాలను ప్రజలకు తెలియజేశారు..రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ స్త్రీ శక్తి పథకం 2. పి 4( ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల, భాగస్వామ్యం )3.వ్యవసాయ శాఖ4.మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్5.పాఠశాల విద్యాశాఖ మరియు సమగ్ర శిక్షస్వచ్ఛ రథం గ్రామపంచాయతీ రైల్వే కోడూరుఆంధ్రప్రదేశ్ దక్షణ ప్రాంతం విద్యుత్ పంపిణీ సంస్థజిల్లా నీటి యాజమాన్యం సంస్థ పశు సంవర్ధక శాఖ మొబైల్ వాహనం శకటాలు ఏర్పాటు చేశారు.ఉత్తమ ప్రదర్శనలతో బహుమతులు గెలుచుకున్న శకటాలు.పౌరసరఫరాల శాఖ మరియు రాయచోటి మున్సిపాలిటీ శకటానికి మొదటి బహుమతి.రాష్ట్ర రోడ్డు రవాణా శకటానికి ద్వితీయ బహుమతి
3..పాఠశాల విద్యాశాఖ మరియు సమగ్ర శిక్షశకటానికి తృతీయ బహుమతి4. జిల్లా నీటి యాజమాన్యం సంస్థ ( ప్రత్యేక బహుమతి) లు గా బహుమతులను గెలుచుకున్నాయివివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన జిల్లా అధికారులు, సిబ్బందికి మంత్రి ప్రశంస పత్రాలు అందజేశారు.అనంతరం వాట్సాప్ గవర్నెన్స్,జిల్లా సర్వే మరియు భూమి రికార్డుల శాఖ అన్నమయ్య,ఎస్సీ ఎస్టీ మరియు బీసీల సంక్షేమ శాఖ,జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ,చేనేత మరియు జోలి శాఖ,గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ శాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, డిఆర్డిఏ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మరియు సహాయక సంస్థలు ఏర్పాటుచేసిన ఛాయాచిత్ర ప్రదర్శనలను పరిశీలించి మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం జాతీయ గీతాలాపనతో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ముగిశాయి.అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:ఇదే మన భారతం అనే గీతానికి కేజీబీవీ సంబేపల్లి స్కూల్ 45 మంది విద్యార్థినిలచే నృత్య ప్రదర్శననమో నమో భారతం అనే గీతానికి బీసీ వెల్ఫేర్ హాస్టల్ రాజంపేట 28 మంది విద్యార్థినిల నృత్య ప్రదర్శనదేశభక్తి థీమ్ ఆధారిత పాట.. కలికిరి సైనిక్ స్కూల్ 37 విద్యార్థిని, విద్యార్థుల ప్రదర్శనరామసముద్రం మండలం మట్లవారిపల్లి ఉన్నత పాఠశాల 34 మంది విద్యార్థులు కోలాటంఏపీ టిడబ్ల్యూఆర్ఎస్ రాయచోటి 40 మందితో దేశభక్తి గీతం గ్రూప్ డాన్స్ ప్రదర్శన. ఇలా దేశభక్తిని ప్రదర్శిస్తూ చేసిన బృందాల నృత్యం అందరిని ఆకట్టుకున్నాయిలిస్వాతంత్ర సమరయోధులకు ఘన సత్కారం79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం ఉదయం రాయచోటి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో.. రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖామాత్యులు మరియు జిల్లా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టరు శ్రీధర్ చామకూరి, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ లతో కలిసి స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా సన్మానం చేశారు.స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యుల లిస్ట్.కీర్తిశేషులు రామలింగరాజు కుమారుడు రాధాకృష్ణ రాజు, రైల్వే కోడూరు.లి
కీర్తిశేషులు ఎర్రపు రెడ్డి ఆదినారాయణ రెడ్డి కుమారుడు ఎర్రపు రెడ్డి శివకుమార్ రెడ్డి, టి.సుండుపల్లి. లను సత్కరించారు రాయచోటిలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి.

ఉదయం న్యూస్

## స్వర్గీయ మాజీ ఎంపీ లాల్ జాన్ బాషాకు ఘన నివాళి

**పిడుగురాళ్ల ఉదయం న్యూస్ ఆగస్టు 15 :**



పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ మాజీ రాజ్యసభ సభ్యులు షేక్ లాల్ జాన్ బాషా ఆగస్టు 15 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తో పాటు ఉన్నం హాస్పిటల్ డాక్టర్ ఉన్నం నాగ మల్లికార్జునరావు, తెలుగుదేశం పార్టీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ బాబావలి, తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ, పిడుగురాళ్ల పట్టణానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక వైభవంగా వరలక్ష్మీ వ్రతం

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



పేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు అన్నెం సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాలుగవ శ్రావణమాస శుక్రవారం శుభ సందర్భంగా వరలక్ష్మీ వ్రతం అత్యంత ఆధ్యాత్మిక వైభవంగా జరిగినది. గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల కోదండ రామాలయం స్వామి దేవాలయం లో సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర రెడ్డి మాట్లాడుతూ దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు సామూహిక అక్షరాభ్యాసాలు పేదలకు వస్త్ర దానాలు, విగ్రహాల వితరణ తదితర ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేస్తున్నదని నాగమల్లేశ్వర రెడ్డి పేర్కొన్నారు. లక్ష్మి ఇంట్లోనూ, ఒంట్లోనూ కూడా ప్రవేశించాలిని ఉత్సాహమూ, ఉల్లాసమూ, చైతన్యమూ, ఔదార్యమూ ఇవన్నీ మానసిక లక్ష్మీ గుణాలు అన్నారు.ఇంట్లో కలహాలు లేకపోవుట.పరివారంలో ప్రేమపూర్వక అనుబంధం, సంపదకు కొదవలేకపోవడం, విజయం, సంతృప్తి ఇవి లక్ష్మీ అనుగ్రహ స్వరూపాలు గా నాగమల్లేశ్వర రెడ్డి వివరించారు.సంస్కారం ద్వారా, వివేకంద్వారా, సత్ప్రవర్తన ద్వారా సవరించుకుంటామో అప్పుడు లభించేదే లక్ష్మి దేవి వరాలను ఇస్తుందన్నారు. ఆ లక్ష్మీదేవి ఆశీస్సులు కృపా కటాక్షం ఎల్లవేళలా ప్రతి కుటుంబానికి ఉండాలన్న లభించాలన్న సదుద్దేశంతో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సంస్థ సామూహికవరలక్ష్మి వ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో
సుమారు 50 మంది పేద మహిళలకు దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాగమల్లేశ్వర రెడ్డి చీరలు పంపిణీ చేశారు. అనంతరం వరలక్ష్మీ వ్రతం కల్పించిన శుభసందర్భంగా తీర్థ ప్రసాద ములు అందజేశారు.. ఈ కార్యక్రమంలో నాగమల్లేశ్వర్ రెడ్డి దంపతులు మరియు గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీస్ శాఖ 'నేత్ర' శకటం..అత్యాధునిక డ్రోన్ కెమెరా

**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**




79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన వివిధ శాఖల శకటాల ప్రదర్శనలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని 'నేత్ర' వాహనం, రూ. 7 లక్షల విలువైన అత్యాధునిక డ్రోన్ కెమెరా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 'నేత్ర' వాహనం మినీ కమాండ్ కంట్రోల్ సెంటర్ గా పోలీస్ శాఖ బందోబస్తు విధుల్లో కీలక పాత్ర పోషిస్తోంది. వాహనం లోపల అత్యాధునిక కమ్యూనికేషన్ వ్యవస్థ ద్వారా పోలీస్ అధికారులు పర్యవేక్షణ చేస్తూ ఎప్పటికప్పుడు పోలీస్ సిబ్బందికి సూచనలు అందించి శాంతిభద్రతల పరిరక్షణలో తన వంతు పాత్ర పోషిస్తోంది. వాహనం పై అమర్చిన అత్యాధునిక హై రిసొల్యూషన్
సి.సి కెమెరాల ద్వారా 360 డిగ్రీల కోణంలో బందోబస్తు ప్రాంతంలో నిరంతర 'నిఘా నేత్రం' లా పనిచేస్తుంది. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ పోలీస్ శాఖ నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలలో వాహనం లో ప్రత్యేకంగా అమర్చిన మైక్ సిస్టం ద్వారా 'నేత్ర' ను విస్తృతంగా వినియోగిస్తున్నారు.
జిల్లా పోలీస్ కార్యాలయం, కడప.

## పిడుగురాళ్లలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**ఆవిష్కరించిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఆగస్టు 15 :**



పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, జిల్లా పరిషత్ హై స్కూల్, తోపాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. ఆయా ప్రాంతాలలో ఏర్పాటుచేసిన మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఎందరో మహానుభావులు త్యాగ ఫలితమే ఈ స్వాతంత్ర దినోత్సవం అని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు చేసిన ఎన్ సి సి మార్చ్ ఫాస్ట్ కు ఎమ్మెల్యే యరపతినేని గౌరవ వందనం స్వీకరించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే యరపతినేని లబ్ధిదారులు అందజేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు ఎమ్మెల్యే చాక్లెట్లు పంపిణీ
చేశారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం గత ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఇచ్చిన హామీ శ్రీ శక్తి పథకం (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యము) హామీ అమల్లో భాగంగా పిడుగురాళ్లలోని ఏపీఎస్ఆర్టీసీ డిపో నందు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకాన్ని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వంలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ యుద్ధంలో ప్రజలే మార్గదర్శకులు

**ఉదయం న్యూస్: -**



పంద్రాగస్టు సందర్భంగా నందికొట్కూరు మండలంలో బ్రాహ్మణ కొట్కూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంగం కార్యాలయంలో 79 వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిపారు. సింగిల్ విండో చైర్మన్ మద్దూరు హరిసర్వత్తం రెడ్డి మువ్వెనల జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాతీయ భావం కలిగి దేశం ధర్మం వైపు పయనించాలని దేశభక్తిని కలవచ్చు. కావాలని భారతీయులంతా ఐకమత్యంగా ఉండాలని స్వతంత్ర ఉద్యమంలో ఎంతోమంది ప్రాణ త్యాగం చేసి మనకు స్వాతంత్ర్యం కలుగజేశారు. యువత చెడ్డదారుల వైపు పోకూడదని ప్రతి ఒక్కరూ సోదర భావంతో కలిగి ఉండి మన దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి మన వంతు సహాయ సహకారాలు అందజేయాలని ఎంతోమంది

మన దేశం వైపు చూస్తూ దేశాన్ని విచ్చిన్నం చేయాలని చూస్తున్నారని మనమందరం ఐకమత్యంగా ఉండి అలాంటి వారిని రానివ్వకుండా చూడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని ఆయన అన్నారు. ఈ వేడుకలో మాజీ ఎంపీటీసీ మొల్ల.ఖాజా మొహిదీన్, టిడిపి నాయకులు బిజ్జల రాఘవేంద్రారెడ్డి, పటాన్ గౌస్ఖాన్, టైలర్ ఖాజా మొయిద్దీన్, కే మద్దిలేటి సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగన్-అమిత్‌షాల మధ్యే హాట్‌లైన్: మాణిక్కం మాట

**కడప( బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్కం ఠాకూర్‌పై వైసీపీ అధినేత జగన్ చేసిన విమర్శలు తెలిసిందే. రాష్ట్రంలో చంద్రబాబు పాలన, అవినీతి, అక్రమాలు ఆయనకు కనిపించడం లేదని.. తాను మాత్రమే మాణిక్కానికి కనిపిస్తున్నారని బుధవారం జగన్ విమర్శించారు. అంతేకాదు.. రాష్ట్రంలో ఓటు బ్యాంకు పై కూడా వారు ప్రశ్నించడం లేదన్నారు. రాహుల్‌గాంధీకి- చంద్రబాబుకు మధ్య హాట్‌లైన్ కొనసాగుతోందని, అందుకే మౌనంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. అయితే.. ఈవ్యాఖ్యలపై మాణిక్కం ఠాకూర్ తాజాగా రియాక్ట్ అయ్యారు.అసలు హాట్‌లైన్ సంభాషణలు.. హాట్‌లైన్ వ్యవహారాలకు కేంద్రం వైసీపీనేనని వ్యాఖ్యానించారు. అమిత్ షాతో జగన్ అనేక సార్లు హాట్‌లైన్‌లో సంభాషించారని చెప్పుకొచ్చారు. తమకు, తమ నాయకుడు రాహుల్ కు హాట్‌లైన్ తో పనిలేదని వ్యాఖ్యానించారు. ఏదైనా ధైర్యంగా ప్రశ్నించే తత్వం తమకు మాత్రమే ఉందన్నారు. కేంద్రంలోని మోడీ, అమిత్‌షాలు ఎన్నికల సంఘంతో కుమ్మక్కయ్యారని తాము చేస్తున్న విమర్శలకు స్పందించే ధైర్యం జగన్‌కు ఉందా? అని ప్రశ్నించారు.జగన్ గురించి, ఏపీలో జుమ్లాల గురించి మాట్లాడే ధైర్యం తమ నాయకురాలు షర్మిలకు
మాత్రమే ఉన్నాయని మాణిక్కం ఠాకూర్ వ్యాఖ్యానించారు. స్వప్రయోజనాల కోసం.. జగన్ ఎంతకైనా దిగజారుతాడని అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘంతో కుమ్మక్కయిన వారిని జగన్ వదిలేసి.. తమపై పడ్డారని వ్యాఖ్యానిం చారు. జగన్ అవినీతి, అక్రమాలు, లిక్కర్ కుంభకోణాన్ని ప్రశ్నిస్తుండడం వల్లే.. తనపై విమర్శలు చేస్తున్నారని, ఇది నిజం కాకపోతే.. ఎందుకు భయపడుతున్నారని ఎదురు ప్రశ్నించారు. జగన్ తన పద్ధతిని మార్చుకోకపోతే.. మరింతగా ప్రశ్నిస్తామని హెచ్చరించారు.

## ఉమ్మడి కడప జిల్లాలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వేడుకలో పాల్గొన్న కడప అన్నమయ్య జిల్లా కలెక్టరు ఎస్పీలు



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం ఉదయం జిల్లా పోలీసు పెరేడ్ ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖామంత్రి ఎన్.ఎం.డి. ఫారూఖ్. మంత్రి తోపాటు.. జాతీయ జెండా వందనం చేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్.79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా... శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనాన్ని స్వీకరించి విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లు పంచిపెట్టారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా.. మన దేశ స్వాతంత్రం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన ఎందరో మహానుభావులను గుర్తు చేసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు స్వాతంత్ర సమరయోధులకు ఘన సత్కారం79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం కడప పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో.. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖామంత్రి ఎన్.ఎం.డి. ఫరూఖ్, జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ ఈజి. అశోక్ కుమార్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లతో కలిసి స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా సన్మానం చేశారు.స్వాతంత్ర సమరయోధుల కుటుంబ
సభ్యుల లిస్ట్... 1.శ్రీ పెడబల్లి బాల ఎల్లారెడ్డి గారి కోడలు అరుణాదేవి.
చెన్నూరు మండలం 2.కీర్తిశేషులు బుద్దా రెడ్డి శేషన్న గారి కోడలు రమాదేవి.చెన్నూరు మండలం 3.కీర్తిశేషులు వేలుపుల సుబ్బయ్య గారి సతీమణి వి. నారాయణమ్మ,ఊటుకూరు గ్రామం సికేదిన్నె మండలం. 4.కీర్తిశేషులు అస్వర్థ రెడ్డి గారి కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి,పులివెందుల మండలం. 5.కీర్తిశేషులు సింగం శివారెడ్డి గారి కుమారుడు సింగం జగన్మోహన్ రెడ్డి,ముసలురెడ్డిపల్లి గ్రామం6.కీర్తిశేషులు బాలి రెడ్డి కుమారుడు శివశంకర్ రెడ్డి,సింహాద్రిపురం మండలం7.కీర్తిశేషులు పిల్లా వెంకటరామిరెడ్డి కోడలు కమలమ్మ,లింగాల మండలం. 8.కీర్తిశేషులు వల్లపు వెంకటసుబ్బయ్య గారి కుమారుడు రఘురామి మూర్తి,కడప9.కీర్తిశేషులు పకీరప్ప గారి కుమారుడు శరత్ బాబు. చిలమకూరు. ఎర్రగుంట్ల మండలం

## పంద్రాగస్టు వేడుకలు



**ఉదయం న్యూస్:-**

నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో మాజీ సైనికుల సంఘం కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు జాతీయ జెండాను మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు రంగస్వామి జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి డాక్టర్ వీరం మురళీధర్ రెడ్డి మాజీ సైనికులు అగస్టీన్ రాజు డి కృష్ణుడు వడ్డే సూర్యనారాయణ మరియు మాజీ సైనికుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు అలాగే అలాగే పట్టణంలోని అశోక హెచ్.పీ గ్యాస్ గోడౌన్ వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు ఈ కార్యక్రమంలో గోడౌన్ ఇంచార్జ్ రాజు నాగన్న నజీరమద్ హుస్సేన్ సమీర్ బేగ్ తదితరులు పాల్గొన్నారు

## అమరావతి పాఠశాల నందు ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)ఆగస్టు 15వ తారీకు స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని

అమరావతి పాఠశాల నందు ఘనంగా వైభవపపేతంగా పలు ఉపన్యాసాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్తేజ పూర్వకంగా ఉల్లాసంగా గగనాన్ని తాకే విధంగా దేశభక్తి గేయాలు దేశభక్తికి సంబంధించిన పలు నృత్యాలతో విద్యార్థులు అందర్నీ బాగా అలరించారు పాఠశాల యొక్క ప్రధాన అధ్యాపకులు అయినటువంటి శ్రీమతి రాజరాజేశ్వరి గారు మరియు కరస్పాండెంట్ అయినటువంటి శ్రీ రామకృష్ణ గారు వారి యొక్క విలువైన మరియు ప్రేరణతో కూడిన స్వాతంత్రం కోసం పోరాడిన దేశభక్తుల గురించి ఉపన్యసించారు పిల్లల యొక్క దేశభక్తి పెంపొందేలాగా పలు సైనిక విన్యాసాలతో విజయవంతంగా కార్యక్రమాన్ని ప్రదర్శించారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది 2024 25 అకాడమిక్ ఇయర్ కు చెందిన పదవ తరగతి విద్యార్థులు అత్యున్నత ఫలితాలను సాధించారు 600కు 58 మార్కులు పొందినటువంటి విద్యార్థి అయిన కళ్యాణ్ బాబుకు ప్రిన్సిపాల్ మరియు కరెస్పాండెంట్ గారి చేతుల మీదుగా ఐదు వేల రూపాయలు బహుమతితో సత్కరించారు



**నంద్యాలలోని పురపాలక కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ ఇసాక్ బాషా గారు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా గారితో పాటు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా గారు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కూడా పాల్గొన్నారు.**

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# 79వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని( నేడే శుక్రవారం)

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి జిల్లా ఐడిఓసి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చీప్ వీప్ పట్టం మహేందర్ రెడ్డి జాతీయ పతాకా ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా పోలీస్ గౌరవాన్ని వందనాన్ని స్వీకరించి వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలుతున్న సంక్షేమ పథకాల అభివృద్ధి సాధించిన లక్ష్యం పై ప్రగతి నివేదికను తెలంగాణ రైజింగ్ 2047 తో2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చీప్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు జిల్లాలో సంక్షేమ పథకాల అభివృద్ధి చేసిన గురించి చదివి వినిపించారు. అనంతరం శాసన సమరయోధుల కుటుంబ సభ్యులను సన్మానించారు.. చిత్రంలో తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులు ప్రభుత్వ చీప్ విప్ పట్నం మహేందర్ రెడ్డి. వనపర్తి స్థానిక శాసన సభ్యులు తూడిమేఘారెడ్డి. దేవరకద్ర స్థానిక శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్. వనపర్తి జిల్లాఅదునపు( రెవెన్యూ) కలెక్టర్ కె. కీమ్యానాయక్. వనపర్తి జిల్లా జడ్పీ సీఈఓ ఇన్చార్జ్ లోకల్ బాడీస్ స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. కలెక్టరేట్ పరిపాలన అధికారి భాను ప్రకాష్. వివిధ శాఖల అధికారులు ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా జర్నలిస్టులు. విద్యార్థినిలు. విద్యార్థులు. ఉపాధ్యాయులు . ఉపాధ్యాయరానీలు.

# దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలు మరువలేనివి జిల్లా ఎస్పీ

**ఉదయం న్యూస్ వనపర్తి**



జిల్లా ప్రజలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు జిల్లా ఎస్పి..జిల్లా పోలీసు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన ఎస్పీలి79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్.,ఉదయం 8:30 గంటలకు సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వికరించి జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. "బ్రిటీష్ పాలన నుండి మనకు స్వాతంత్ర్యం లభించి నేటితో 78 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో దేశం ఎన్నో రంగాలలో అభివృద్ధి సాధించింది. ఈ శుభ సందర్భంలో మన స్వాతంత్ర్య సమరయోధుల గొప్ప త్యాగాలను మనం తప్పకుండా గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో శాంతి భద్రతల ప్రాముఖ్యతను తెలిపినారు. "పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యత, నిబద్ధతతో పనిచేయాలి. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరినీ సమానంగా చూడాలి. ప్రతి బాధితుడికి న్యాయం చేయగలిగినప్పుడే మన స్వాతంత్ర్యానికి నిజమైన సార్థకత లభిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, భారతదేశం "భిన్నత్వంలో ఏకత్వం" అనే గొప్ప సిద్ధాంతానికి ప్రతీక అని, వివిధ భాషలు, జాతులు, మతాలు, సంస్కృతులు ఉన్నప్పటికీ భారతీయులందరం ఒకే తాటిపై నడుస్తున్నామని ఆయన గుర్తు చేశారు. "భారతీయులుగా జన్మించినందుకు మనమందరం గర్వపడాలి. ప్రతి ఒక్కరూ తమ విధులను అంకితభావంతో నిర్వహించి, ప్రజల మన్ననలు పొందాలి" అని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వనపర్తి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీసు అధికారులకు, సిబ్బందికి మరియు పోలీసు కార్యాలయం సిబ్బందికి, జిల్లా పోలీసు కార్యాలయంలో చదరంగం, క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. క్యారమ్స్ డబుల్స్ విజేతలు మొదటి బహుమతి1) సుదర్శన్, ఏ ఆర్, హెడ్ కానిస్టేబుల్2) హరుంబాషా, ఏ ఆర్ కానిస్టేబుల్ ద్వితీయ బహుమతి1) నవీన్, కానిస్టేబుల్ కంట్రోల్ 2) రూమ్ రాఘవేందర్, కానిస్టేబుల్ కంట్రోల్ రూమ్ చదరంగం విజేతలుమొదటి బహుమతి1) అవినాష్ ట్రాఫిక్ కానిస్టేబుల్ ద్వితీయ బహుమతి 2)రాము, జూనియర్ అసిస్టెంట్ఈ కార్యక్రమంలో జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, జిల్లా పోలీసు కార్యాలయం ఏవో, సునందన, వనపర్తి సిఐ, కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్,సిసిఎస్ సిఐ, రవిపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పల నాయుడు, శ్రీనివాస్,ఇతర పోలీసు ఉన్నతాధికారులు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు పోలీసు పాల్గొన్నారు.

# వేడుకగా స్వాతంత్ర్య దినోత్సవం

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, కరెస్పాండంట్ అన్సర్ బాష గారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. అన్సర్ బాష గారు మాట్లాడుతూ, సామ్రాజ్య వాదుల సంకెళ్ళు తెంచుకుని భరతజాతి విముక్తి పొందిన చారిత్రాత్మకమైన రోజు ఇది అని, మనకు స్వేచ్ఛను అందించడానికి అలుపెరగని పోరాటాలు చేసిన ఎందరో త్యాగధనులను స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పిస్తూ భారతీయులుగా పుట్టినందుకు గర్విస్తూ మెరుగైన సమాజాన్ని నిర్మిద్దామని ఆకాంక్షించారు.

# 25.50లక్షలు నిధులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



సీఎం సహాయక నిధి కింద 25,50,075/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మైదుకూరు నియోజవకవర్గాని కి చెందిన దాదాపు 12 బాధిత కుటుంబాలకు మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారు శుక్రవారం పంద్రాగస్టు సందర్భంగా బాధితులకు నిధులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు అనేక మందికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద నిధులను మంజూరు చేయించి పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు భవిష్యత్తులో కూడా ఇంకా ఎవరికి అవసరమైన ముఖ్యమంత్రి సహాయక నిధి కింద నిధులను మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు ఎవరికైనా ఎక్కడైనా ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు తన దృష్టికి తీసుకురావాలని మీ ఆరోగ్యం కోసం నేను అవసరమైతే ముఖ్యమంత్రితో కొట్లాడైనా నిధులను మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు మీ కోసమే తాను పనిచేస్తున్నానని మైదుకూరు నియోజకవర్గ ప్రజల కోసం తాను ఏమి చేయడానికి అయినా సిద్ధంగా ఉంటానని పుట్టాపర్కున్నారు. మైదుకూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందడుగులో ఉంచడమే తన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొలిమిగుండ్ల మండలంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...

**కొలిమిగుండ్ల ఆగస్టు 15 (ఉదయం న్యూస్):**



కొలిమిగుండ్ల మండలంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు నాయకులు ప్రజలు కలిసి శుక్రవారం నాడు వైభవంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగురవేశారు. కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్లో సీఐ రమేష్ బాబు , టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం వారు జాతీయ గీతాన్ని పాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ .రంజిత్ కుమార్, వీఆర్వోలు ప్రసాద్ రెడ్డి, నారాయణరెడ్డి, ఏఎస్ఓ భాస్కర్ రెడ్డి, రామ్మోహన్, రామసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నగదు ప్రోత్సాహకాలను అందజేసిన మాజీ విద్యా కమీటి చైర్మన్ గుంత రఘు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల నందు జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జొన్నగిరి హై స్కూల్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుంత రఘు శుక్రవారం రోజున 79వ స్వాతంత్ర వేడుకలలో భాగంగా నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఇందులో మొదటి స్థానం శిల్పకు 2500, రెండవ బహుమతి మురళి నాయక్ 1500,మూడవ బహుమతి శివ శంకర్ నాయక్ 1000 రూపాయల నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరు బాగా చదివి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగి పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో
పాఠశాల హెడ్మాస్టర్ వెంకటలక్ష్మి, సీనియర్ ఉపాధ్యాయులు రాజ మోహన్,రవి కిషోర్, నెలురప్ప,గ్రామ సర్పంచ్ ఓబులేసు,విద్యా కమిటీ చైర్మన్ మిద్దె రవి,బాలన్న,తెరప్ప, సి.ఆర్.పి నాగేష్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**కౌతాళము ఉదయం న్యూస్:**



వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు ముఖ్య అతిథులుగా హాజరై మువ్వెన్నెల జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు త్యాగఫలం అని ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి దక్కేలా కూటమి ప్రభుత్వం ఉన్నత ఆశయంతో పనిచేస్తుందని ఇదే అభివృద్ధిని,సంక్షేమాన్ని భవిష్యత్తులో అమలు చేస్తూ ఈ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దుతామని ప్రజల భాగస్వామ్యంతో సుపరిపాలన అందిస్తూ భవిష్యత్తులో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానానికి తీసుకెళ్లందుకు విశేష కృషి జరుగుతుందన్నారు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం పాటు పడుతున్నారని తెలియశారు. అనంతరం సొసైటీ ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కురువ వీరేష్ ,ముల్లా నభిసాబ్ , టిడిపి టౌన్ నాయకులు డాక్టర్ రాజానంద్ ,నరసప్ప, రమేష్,రేవన్న, గురు మరియు వ్యవసాయ అధికారులు, సొసైటీ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల





**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ భాష ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ఆళ్లగడ్డ టౌన్ సిఐ ఎం యుగంధర్ సార్ గారు మరియు ప్రముఖ వక్తగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు సి రామకృష్ణ విచ్చేసి ఆళ్లగడ్డ టౌన్ లోని పాంపల్లి రోడ్డు వైపు ఉన్న ఇండియన్ గ్లోబల్ హై స్కూల్ కరస్పాండెంట్ దస్తగిరి భాషా వెంకటేశ్వర్ రెడ్డి ప్రసాద్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థి బృందం జాతీయ జెండాల ప్రదర్శనతో భారతమాత చిత్రపటంతో స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలతో ఆళ్లగడ్డ మున్సిపాలిటీ కార్యాలయం నుండి ర్యాలీగా పాత బస్టాండ్ మీదుగా నాలుగు రోడ్ల కూడలి వరకు భారత్ మాతాకీ జై వందేమాతరం జై భారత్ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ భారతమాత చిత్రపటానికి గాంధీజీ విగ్రహానికి అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల అర్పించి దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు ఈ సందర్భంగా సిఐ యుగంధర్ గారు మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగాల ఫలితం నేటి మన స్వేచ్ఛకు మూలధనం మన నేటి స్వేచ్ఛకు కారణమైన స్వాతంత్ర్య సమరయోధులను జీవిత చరిత్రను తెలుసుకొని నవభారత నిర్మాణానికి విద్యార్థులు యువకులు సంకల్పం చేయాలని పిలుపునిచ్చారు అమీర్ భాష మాట్లాడుతూ 200 సంవత్సరాల బ్రిటిష్ వలస పాలనను ఎందరో నాయకులు వ్యతిరేకించి త్యాగాలు చేసి ప్రాణార్పణ చేసి ఉద్యమాల పోరాటాల ఫలితంగా గాంధీజీ నాయకత్వంలో అహింస అనే ఆయుధంతో 1947 ఆగస్టు 15న స్వతంత్ర భారతదేశముగా అవతరించింది రామకృష్ణ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ ఊరు నాది ఈ దేశం నాది మనమంతా భారతీయులైన భావన అందరిలో కలగాలని కోరారు

# జెడ్పీ హైస్కూల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



ఎందరో మహానుభావుల ,ఎందరో అమరుల త్యాగ ఫలితమే ఈ స్వాతంత్ర్యం. పెసరాయి చాంద్ బాషా శిరివెళ్ళ :-జెడ్పీ హైస్కూల్ విద్యా కమిటీ ఎక్స్ అఫిషియో మెంబర్ మరియు జనసేన పార్టీ నాయకులు. శిరివెళ్ళ:- 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శిరివెళ్ళ జెడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరై జెండా వందనం చేసి జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ తాహేరున్నిసా ప్రధానోపాధ్యాయులు గోవిందరాజు , జెడ్పీ హైస్కూల్ విద్యా కమిటీ ఎక్స్ అఫిషియో మెంబర్ పెసరాయి చాంద్ బాషా అనంతరం పెసరాయి చాంద్ బాషా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మన దేశం కోసం ఎంతో మంది పోరాటం చేశారు ఆ పోరాటాలు ,ఆ త్యాగాల ఫలితమే ఈరోజు స్వాతంత్ర్యం దినోత్సవం జరుపుకుంటున్నామని అలాగే దేశం కోసం అమరులైన వారందరినీ మరోసారి స్మరించుకుంటూ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అని తెలియజేసి తన ప్రసంగాన్ని ముగించారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# 79వ స్వాతంత్ర్య దినోత్సవాం

**ఉదయం న్యూస్ వనపర్తి**



79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జాతీయ జెండాను ఆవిష్కరించినా శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 79 సంవత్సరాల స్వాతంత్ర భారతావనిలో కాంగ్రెస్ ప్రభుత్వమే నిరుపేదలకు అండగా నిలిచిందని నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం దినదినాభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారుఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా నియోజకవర్గ ప్రజలకు ఆయన స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు

# స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు.

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హోదాలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కరీంనగర్ క్లబ్ లోనూ జెండా ఎగురవేశారు. కలెక్టరేట్లో జరిగిన రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, ఏవో సుధాకర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఖాళీ చరణ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు,
కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాసేవకై ఉత్తమ పురస్కారాలు

పంద్రాగస్టు వేడుకలలో భాగంగా ప్రశంశాపత్రాన్ని అందుకున్న పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్, జొన్నగిరి ఎస్సై ఎన్.సి మల్లికార్జున.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రజలకు ఉత్తమమైన సేవలందించిన పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్ కు, జొన్నగిరి ఎస్సై ఎన్.సి మల్లికార్జున లు జిల్లా అధికారులు మరియు జిల్లా మంత్రి చేతులమీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. శుక్రవారం రోజున కర్నూలు నందు 79వ పంద్రాగస్టు వేడుకలలో భాగంగా ఉత్తమ సిఐ గా పత్తికొండ రూరల్ సీఐ పులిశేఖర్ గౌడ్ కు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ లు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా తుగ్గలి మండల పరిధిలోని గల జొన్నగిరి పోలీస్ స్టేషన్ ఎస్.ఐగా విధులు నిర్వహిస్తున్న ఎన్.సి మల్లికార్జున కు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్,జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ లు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పత్తికొండ సర్కిల్ పరిధిలోని గల పోలీస్ అధికారులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ పులి శేఖర్ గౌడ్,ఎస్సై మల్లికార్జున లు మాట్లాడుతూ అందరు సహకారంతోనే ఈ అవార్డులు తమకు లభించాయని, తోటి పోలీస్ అధికారులకు, పాత్రికేయులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పోలీస్ అధికారిగా మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్ యాదవ్

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

ఉత్తమ పోలీస్ అధికారిగా ఉత్తమ సేవలు అందించినందుకు గాను మైదుకూరు రూరల్ సీఐ శివ శంకర్ యాదవ్ కు ఆగస్టు 15వ తారీఖున కడప పోలీస్ గ్రౌండ్ నందు రాష్ట్ర ముస్లిం మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ ,జిల్లాకలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ,ఎస్పీ జి అశోక్ కుమార్ ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మైదుకూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్ యాదవ్ ఉదయం ప్రతినిధులతో ముచ్చటిస్తూ తాను పోలీస్ విధులలో చేరినప్పటి నుంచి ఎంతో పనిచేస్తున్నానని ఎక్కడ ఎప్పుడు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా తాను ముందుండి ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ న్యాయంగా ముందడుగు వేస్తుంటానని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రజలు ఎవరైనా తమ సమస్యలను తన దృష్టికి తెచ్చినప్పుడు సాధ్యాసాధ్యమైనంతవరకు కేసుల వరకు వెళ్లకుండా వారికి వివరంగా తెలియజేస్తుంటామని సమస్యలు వారి పరిధిలోనే పరిష్కరించుకునేలా తాను ఎప్పుడు ప్రయత్నం చేస్తుంటానని ఆయన తెలిపారు. అంతేకాకుండా తమ పరిధిలో ఉన్న సమస్యల విషయంలో గానీ పెండింగ్ కేసుల విషయంలో గానీ ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తుంటానని ఆయన పేర్కొన్నారు. తన పరిధిలో ఉన్న అన్ని స్టేషన్లలో కూడా తమ అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందు ఉంటారని సిఐ శివశంకర్ యాదవ్ పేర్కొన్నారు.

ఉదయం



## ఎందరో మహానుభావుల త్యాగఫలం స్వాతంత్ర్యం

**డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ వెల్లడి**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఆగస్టు 15 :**



స్వాతంత్ర్య అనేది ప్రతి భారతీయుడు శ్వాసలో ఉండే గర్వం అని, ఎందరో మహానుభావుల రక్తంలో ఉన్న త్యాగం ఈ స్వాతంత్ర్య దినోత్సవ అని వైయస్సార్ సిపి రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం పిడుగురాళ్ల మండలం గుత్తికొండ నల్లమల అడవి ప్రాంతంలోని భారతమాత దేవాలయంలో జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ, మన దేశం కోసం మన దేశ కీర్తి కోసం ప్రతి పౌరుడు పాటుపడాలనీ అశోక్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. చింతలపూడి అశోక్ కుమార్ తో పాటు గుత్తికొండ ప్రెసిడెంట్ కుంభ అచ్చయ్య, గుత్తికొండ బిలం ఆలయ వైస్ చైర్మన్ నల్లబోలు శివ, గుత్తికొండ గ్రామానికి చెందిన పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో

**జిల్లా కలెక్టర్ కె. హేమావతి జాతీయ జెండాను ఆవిష్కరించారు.**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

అంతకు ముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఆనాడు బ్రిటిషర్ల నుండి స్వాతంత్రాన్ని పొందడానికి ఎందరో తమ జీవితాలను త్యాగం చేశారని ఆత్యాగదనులందరినీ గుర్తు చేసుకుంటు వారి మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి అందరు కృషిచేయాలని అన్నారు. స్వాతంత్రం కోసం కి కృషి చేసిన ఎంతో మంది మహనీయుల వారి ఆశయాలను అనుగుణంగా దేశ సేవలో మనందరం కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు , కలెక్టరేట్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## కొలిమిగుండ్ల టిడిపి కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...

**కొలిమిగుండ్ల ఆగస్టు 15 (ఉదయం న్యూస్):**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సూచన మేరకు కొలిమిగుండ్ల మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక తెలుగుదేశం పార్టీ ఆఫీస్ ముందర ఏర్పాటు చేసిన జాతీయ జెండాను మండల టిడిపి అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం వారు జాతీయ గీతాన్ని పాడారు. ఈ కార్యక్రమంలో కోటపాడు శివరామిరెడ్డి, ఇటిక్యాల శివారెడ్డి, జి నాగార్జున రెడ్డి, భవాని, యాతం సత్యనారాయణరెడ్డి, జి నాగేశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ పెద్ద నాగయ్య, మంధావిజయ్, గోపాల్, రవికుమార్, బాలు, శంకర్ రెడ్డి, కేశవరెడ్డి, రత్నమయ్య, నంద్యాల ప్రసాద్, మందా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో మహానుభావుల త్యాగఫలం

**కౌతాళం ఉదయం న్యూస్:**

ఎందరో మహానుభావులు త్యాగ ఫలం అని ప్రతి భారతీయుడు శ్వాసలో ఉండే గర్వం అని మనకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవం అని గ్రంథాలయ అధికారిని మధులిన పేర్కొన్నారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రంథాలయంలో విద్యార్థిని విద్యార్థులతో జెండా ఆవిష్కరించారు. స్వాతంత్ర్య కోసం పోరాటం చేసిన జాతీయ నాయకులు గురించి వివరించారు. అనంతరం ఎందరో మహానుభావులు త్యాగ ఫలితమే మనకు స్వాతంత్ర్య వచ్చింది అని వారు అన్నారు. అనంతరం బాల బాలికలు ఆట పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.



## ఉత్తమ సేవలకై ఉత్తమ పురస్కారాలు

**ఉత్తమ తహసిల్దార్ రవి,ఉత్తమ విఆర్ఓ గా నాగేంద్ర లు ఎంపిక.**

**ప్రశంసా పత్రాలను అందజేసిన జిల్లా కలెక్టర్ రంజిత్ భాష,మంత్రి టీజీ భరత్.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ప్రజలకు ఉత్తమమైన సేవలను అందించినటువంటి అధికారులకు జిల్లా అధికార యంత్రాంగం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కర్నూలు నందు ఉత్తమ పురస్కారాలను అందజేసింది.ఈ ఉత్తమ పురస్కారాల సేవలలో భాగంగా రెవెన్యూ శాఖ నందు తుగ్గలి మండల తహసిల్దార్ రవి కు ఉత్తమ తహసిల్దార్ గా ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్ రంజిత్ భాష,పరిశ్రమల శాఖామంత్రి టీజి భరత్ లు తహసిల్దార్ రవి కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా తుగ్గలి మండలం నందు రాతన గ్రామ విఆర్ఓగా విధులు నిర్వహిస్తున్న నాగేంద్రకు ఉత్తమ విఆర్ఓ గా ప్రశంసా పత్రాన్ని కలెక్టర్ రంజిత్ భాష పరిశ్రమల శాఖమంత్రి టీజి భరత్ లు అందజేశారు.ఈ సందర్భంగా తుగ్గలి మండల తహసిల్దార్ కార్యాలయ అధికారులు,సిబ్బంది తహసిల్దార్ రవి కు మరియు విఆర్ఓ నాగేంద్రకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్,కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల విజయోత్సవం

**బద్వేలు ఉదయం, ప్రతినిధి**



పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలో ఘన విజయం సాధించిన మారెడ్డి లతా రెడ్డిని ఎన్డీఏ కూటమి నాయకులు కడప నగరంలోని హరిప్రియ హోటల్‌లో కేక్ కట్ చేయించి అభినందించారు. అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించి, పులివెందుల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.తర్వాత, కడప జిల్లా టీడీపీ పార్టీ నూతన కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, మారెడ్డి లతాతో కలిసి విజయోత్సవ సంబరాలు జరిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి , ప్రభుత్వ విప్ %ఒ% కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి , కడప జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత , కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి , జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి , పులివెందుల ఇన్‌చార్జ్ బి.టెక్ రవి , పార్టీ సీనియర్ నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు మరియు ఉత్సాహభరితమైన కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గోవిందమాంబ అమ్మవారికి చీరే, సారే, పసుపు, కుంకుమలు సమర్పణ.

**ముఖ్య అతిథులుగా కర్ణాటక మాజీ మంత్రి గాలి కరుణాకర్ రెడ్డి దంపతులు**

**అచలానంద ఆశ్రమ పీఠాధిపతులు విరజానంద స్వాములు**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



భూత భవిష్యత్తు వర్ధమాన కాలజ్ఞాని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి సమేత శ్రీ గోవిందమాంబ అమ్మవారికి శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం చీరే,సారే,పసుపు,కుంకుమలను భారీ జన సందోహం మధ్య అందజేశారు. బ్రాహ్మిని సేవాసమితి అధ్యక్షురాలు అంకిరెడ్డిపల్లి రమాదేవి, ఆమె భర్త అంకిరెడ్డి పల్లె వీరనారాయణరెడ్డి ,కర్ణాటక మాజీ మంత్రి కరుణాకర్ రెడ్డి, ఆయన సతీమణి వనజమ్మలుపాల్గొన్నారు. అంతకుముందు భారీ ఎత్తున తరలివచ్చిన మహిళా మణుల మధ్య బ్రహ్మంగారి పార్కులో వెలసిన వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహాన్ని మంచినీటితో శుభ్రం చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఆ తర్వాత మాతా గోవింద మాంబ అమ్మవారికి చీరే, సారే ,పసుపు ,కుంకుమలు తీసుకువచ్చిన అంకిరెడ్డి పల్లె రమాదేవి గాలి వనజమ్మలను పార్కులోని స్వామి వారి విగ్రహం ముందు కూర్చోబెట్టి తరలి వచ్చిన మహిళా మణులు అందరూ వారిద్దరికీ వడిబియ్యం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేశారు వారిని పసుపు కుంకుమలతో పూజించి వారికి పూసలు గాజులు సమర్పించి పసుపు కుంకుమలను అందజేసి మహిళా మనులందరూ ఆశీర్వదించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అచలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విరజానంద స్వామి వారు హాజరయ్యారు ఈ సందర్భంగా విరజానంద స్వామి ఆ ఇరువురు దంపతులను వేదమంత్రాలతో ఆశీర్వదించి నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని వారికి ఎల్లవేళలా వీరబ్రహ్మేంద్రస్వామి సమేత గోవింద మాంబా అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని ఆశీర్వదించారు. అనంతరం అక్కడినుండి బ్రహ్మంగారి పాదాలతో పాదాలను మాత గోవింద మాంబ అమ్మవారి పాదాలను నిర్వాహకులు తమ తలపై పెట్టుకుని చీరే సారే పసుపు కుంకుమలను వారి వెంట తీసుకొని అక్కడి నుండి ప్రధాన పురవీధుల గుండా భాజా భజంత్రీలు వాయిద్యాల మధ్య పెద్ద ఎత్తున కోలాటాల మధ్య ఊరేగింపుగా బ్రహ్మంగారి ఆలయానికి చేరుకున్నారు. వేడుకతో తరలివచ్చిన వారికి బ్రహ్మంగారి మఠం ఆలయ మేనేజర్ ఈశ్వర చారి ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి బ్రహ్మంగారి సమాధి వద్ద వారు తెచ్చిన చీరే, సారే ,పసుపు, కుంకుమలను ఉంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాత గోవింద మాంబ అమ్మవారికి తెచ్చిన సారే సమర్పించారు. ఆ తర్వాత గోవింద మాంబా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు వారి చేత కుంకుమార్చన చేపించారు. ఊరేగింపుగా బయలుదేరిన మహిళా మండల్ అందరూ జై వీర బ్రహ్మ జై గోవింద మాంబజై అను నామస్మరణతో కార్యక్రమం ఆశాంతం భజనలు చేపట్టారు. అలాగే వివిధ గ్రామాల నుంచి సుమారు నూరు మందికి పైగా కోలాటం వేసేందుకు తరలి వచ్చిన మహిళా మణులు కోలాటం నిర్వహిస్తూ ఉంటే చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కోలాటం లో వీరబ్రహ్మేంద్రస్వామి కి సంబంధించిన పాటలను పాడుతూ కోలాటం ఆడుతూ ఉన్న దృశ్యాలను వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ప్రజలు తమ తమ సెల్ ఫోన్లలో నిమగ్నం చేసుకుంటూ ఆనందపడుతూ పరవశం పొందారు అనటంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు. జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారితో పాటు ఆయన సతీమణి మాత గోవిందమాంబలకు ప్రత్యేక పూజలు అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా అటు తెలంగాణ ఇటు కర్ణాటక తమిళనాడు తదితర ప్రాంత లా నుంచి తరలివచ్చిన వేలాదిమంది భక్తుల కోసం గాలి కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం ఏర్పాటు చేయగా మధ్యాహ్నం పెద్ద ఎత్తున భోజన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు . ఈ చీర సారే పసుపు కుంకుమ కార్యక్రమంలో పాల్గొనేందుకు తరలివచ్చిన భక్తులందరూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని కడుపారా భోజనం చేసిన అనంతరం మహిళా మణులందరికీ బ్రహ్మణీ సేవ సంస్త వారు తెచ్చిన సారెను పసుపు కుంకుమ గాజులు రవిక మొదలగు వస్తువులు ఉంచిన సారెను మహిళలందరికీ పంపిణీ చేశారు. ఈ సారి పంపిణీలో స్వయంగా సమస్త అధ్యక్షురాలు అంకిరెడ్డిపల్లి రమాదేవితో పాటు కర్ణాటక మాజీ మంత్రి గాలి కరుణాకర్ రెడ్డి సతీమణి వనజమ్మలు దగ్గరుండి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు బ్రహ్మంగారిమఠంలోని వరుణ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు వారికి స్వాగతం పలుకుతూ డబ్బు వాయిద్యాలతో మధ్య నృత్య కార్యక్రమాల్ని అక్కడికి విచ్చేసిన భక్తాదులు ఆకట్టుకున్నాయి .ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల

నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళా మణులతో పాటు స్థానికంగా ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యులు సి వి సుబ్బారెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపల్ చెన్నారెడ్డి, ఎ స్నార్ శ్రీనివాసులరెడ్డి, నారాయణరెడ్డి, వీర గోపాల్ రెడ్డి భాస్కర్ రెడ్డి దామోదర్ రెడ్డి మల్లేపల్లి పోతులూరయ్య వివిధ సంఘాలకు సంబంధించిన కోలాటం గురువులు వరుణ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు అలాగే పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

అంతేకాకుండా మాజీ మంత్రి గాలి కరుణాకర్ రెడ్డి ఇద్దరు కుమారులు స్వామివారి అమ్మవారి పాదాలను తమ తలలపై మోస్తూ కార్యక్రమానికి విచ్చేసిన భక్తాదులు ప్రజలు అందరూ ఆ దృశ్యాన్ని చూసి ఔరా అని ఆశ్చర్యపోవడం వారి వంతు అయింది ఏది ఏమైనా చీరే సారే పసుపు కుంకుమ కార్యక్రమం అంగరంగ వైభవంగా విజయవంతమైంది అని చెప్పటంలో ఎటువంటి సందేహం లేదు .

## జిల్లా ప్రజలకు పోలీస్ అధికారులకు సిబ్బందికి 79" వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు:

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. భారత దేశమంతటా ఆనందంగా జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని మనం ఒక అందమైన ప్రశాంతమైన జీవితాన్ని ఇవ్వడానికి ఎంతో మంది త్యాగధనుల పుణ్యఫలం స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగం వలన స్వాసంత్రం సిద్ధించిందని స్వాతంత్ర్య వచ్చిన స్వయం పాలనలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని మనము కూడా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ నీతి నిజాయితీగా సేవలు అందిస్తామని తెలిపారు.

పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీసులు నిరంతరం శాంతిభద్రతలు కాపాడటంలో ఎంతో శ్రమించి ప్రజల ధన, మాన ప్రాణాలను కాపాడటం లో తమ ప్రాణాలను పణంగా పెట్టి ఎందరో వీర జవాన్లు ఉగ్రవాదులు, తీవ్రవాదులు మరియు ఇతర సంఘ విద్రోహ శక్తులతో పోరాడి వారి ప్రాణాలను త్యాగం చేసినారు. పోలీస్ జవాన్లు నిర్వహించే మీకు మేమున్నామని భరోసా ఇస్తూ,సిద్ధిపేట పోలీసులు ప్రదర్శిస్తున్న ఈ కవాతు మనకు నిదర్శనం,

సిద్దిపేట రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్తీక్ నేతృత్వంలో చక్కని క్రమశిక్షణతో తమ అడుగులలో అడుగులు వేస్తూ చేతులను చక్కగా ఊపుతూ వారి బుజ బలాన్ని ప్రదర్శించినారు. తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యున్నత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీస్ వ్యవస్థగా పేరు పొందినది. పోలీసు కమిషనర్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆదరాభిమానాలు చూరగొనడం జరుగుతుంది. ప్రతి గ్రామానికి గ్రామ పోలీస్ అధికారిని కేటాయించి పరిష్కరించదగిన చిన్న చిన్న సమస్యలను గుర్తించి గ్రామములోనే ప్రజల సహకారంతో పరిష్కరిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మరియు పోలీస్ కమిషనర్ కర్రకమ్ములచే ప్రశంసా పత్రాలు అందుకున్న పోలీసు అధికారులు సిబ్బంది.

సిహెచ్. విద్యాసాగర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్,
సిహెచ్. రమేష్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్,
ఈ. కిరణ్, ఎస్బి ఇన్స్పెక్టర్,
ఎస్ కే లతీఫ్, సిఐ తొగుట,
యం. శ్రీను, సిఐ సిద్దిపేట రూరల్,
పి. శ్రీధర్ గౌడ్, ఇన్స్పెక్టర్ ఐటీ సెల్,
పి. మల్లేష్ గౌడ్, ఇన్స్పెక్టర్ కంట్రోల్ రూమ్,
బి. పూర్ణచందర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్,
పి. శ్రీనివాస్, ఎస్ఐ కుకునూరుపల్లి,
ఎల్. రాజు ఎస్ఐ కొమరవెల్లి,
జి. పద్మారావు, ఏఎస్ఐ ఎస్బి,
సయ్యద్ ఖాజా, హెడ్ కానిస్టేబుల్ జగదేవపూర్ పిఎస్,
బి యాదయ్య, హెడ్ కానిస్టేబుల్ సిసిఎస్ సిద్దిపేట,
ఏ భాగ్య, సిసిఆర్బి సిద్దిపేట,
కె. మల్లికార్జున్ ఏఆర్ హెడ్ కానిస్టేబుల్,
యం. శ్రీనివాస్, కానిస్టేబుల్ త్రీ టౌన్,
కె. బాబు, కానిస్టేబుల్ త్రీ టౌన్



యస్. రవి కానిస్టేబుల్ రాజగోపాలపేట,
వి. రాంజీ కానిస్టేబుల్ దుబ్బాక,
పి. రాజిరెడ్డి కానిస్టేబుల్ దుబ్బాక,
ఎస్. రమేష్ కానిస్టేబుల్ కుకునూరుపల్లి,
యం. నరేందర్, కానిస్టేబుల్ గజ్వేల్,
పి. అనిల్ కానిస్టేబుల్ హుస్నాబాద్,
బి. కుమార్ కానిస్టేబుల్ హుస్నాబాద్,
కె. రమేష్ కానిస్టేబుల్ కొమరవెల్లి,
టి. కరుణాకర్ కానిస్టేబుల్ కొమరవెల్లి,
పి. ప్రకాష్ కానిస్టేబుల్ మహిళా పోలీస్ స్టేషన్,
ఏ. స్వామి, కానిస్టేబుల్ ఎస్బి,
ఎం. వెంకట్ కానిస్టేబుల్ ఎస్బి,
ఐ. యాదగిరి కానిస్టేబుల్ ఎస్బిఐ,
ఎం. రాజిరెడ్డి కానిస్టేబుల్ ఐటీ సెల్,
కోల రాజు కానిస్టేబుల్ ట్రాఫి,క్
వి. విష్ణు జూనియర్ అసిస్టెంట్ సిపిఓ,
పి. ఆనంద్ కుమార్ రికార్డ్ అసిస్టెంట్ సిపిఓ,
వి. శ్రీకాంత్ ఏఏఓ ఇంటలిజెన్స్,
బి. ప్రశాంతి, ఏఆర్ మహిళ కానిస్టేబుల్
పి. నరేష్ ఏఆర్ కానిస్టేబుల్,
ఎం. సతీష్, హెూంగార్డ్ సిఎస్బి
ఎం. స్వప్న మహిళా హెూంగార్డు అక్కన్నపేట పిఎస్,

ఈ కార్యక్రమంలో

ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసిపి రవీందర్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, ఉపేందర్, విద్యాసాగర్, ప్రవీణ్ కుమార్,రమేష్, శ్రీధర్, సీఐలు లతీఫ్, శీను, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండు జాతీయ పార్టీల కబంధ హస్తాలనుండి తెలంగాణకు స్వాతంత్రం తెచ్చింది లికె.సి.ఆర్

**ఉదయం న్యూస్ వనపర్తి**

కాళేశ్వరం ప్రాజెక్టును తప్పుపట్టిన కుహాన మేధావి వర్గం భారీ వ్యయంతో నిర్మించే బనకచర్లను ఎట్లా సమర్ధిస్తారు?79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి .

బి.ఆర్.ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో లిమాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జాతీయ పతకాన్ని ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా లిమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నిజాం నవాబ్ కాలము నుండి తెలంగాణ అభివృద్ధి కొనసాగింది అని

ఆంధ్ర పాలకుల కుట్రలు,కబంధ హస్తాలనుండి తెలంగాణను విముక్తి చేసి సాగునీటి ప్రాజెక్టులు,వైద్య,విద్యా రంగాలలో సుస్థిర అభివృద్ధిని చేసి చూపెట్టింది కె.సి.ఆర్ ని కొనియాడారు.

10ఏండ్ల కె.సి.ఆర్ పాలనలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి గోదావరి నదీజలాలను సద్వినియోగ పరుస్తూ లక్షల ఎకరాలకు నీళ్లు అందించి వ్యవసాయ రంగాన్ని సస్యసామలం చేసింది కె.సి.ఆర్ ని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి పోచంపాడు ప్రాజెక్టు కింద మిగిలిపోయిన ఆయకట్టుకు ,ఉత్తర తెలంగాణకు సాగునీళ్లు అదేవిధంగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా దక్షిణ తెలంగాణను సస్యశామలం చేశామని నిరంజన్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు భారీ వ్యయంతో నిర్మించినారని విమర్శించే కుహన మేధావి వర్గం తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీస్తూ 82వేల కోట్లతో ఎన్నో ఎత్తిపోతల ద్వారా చంద్రబాబు నిర్మించే బనకచర్లను ఎందుకు వ్యతిరేకించరని ఆయన ఘాటుగా విమర్శించారు. మరో స్వాతంత్ర పోరాటం మాదిరిగా ఉద్యమం నడిపి 10ఏండ్ల అధికారంలో సాగు,తాగు,విద్యా, వైద్యం రంగాలలో తెలంగాణను అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపినామని అన్నారు . కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా నీళ్లు అందించి పంజాబ్ తర్వాత వ్యవసాయ ఉత్పత్తుల సాధించి రైతులను రాజులుగా మలిచింది బి.ఆర్.ఎస్ ప్రభుత్వమని అన్నారు. 1948నుండి స్వాతంత్ర తెలంగాణను నిలకడ ఉండనివ్వకుండా రెండు జాతీయ పార్టీలు కుట్రలు చేశాయని ఆయన ఆరోపించారు.

దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అభివృద్ధిని అడ్డుకున్నదని తెలంగాణ మళ్ళీ అభివృద్ధి పథంలో నడవాలంటే మరోసారి కె.సి.ఆర్ ని ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమములో జిల్లా పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,గంధం. పరం జ్యోతి,మండల పార్టీ అధ్యక్షులు,

మాణిక్యం,వనం.రాములు,బాలరాజు,కర్రెస్వామి,దిలీప్ రెడ్డి, సీనియర్ నాయకులు సర్దార్ ఖాన్, జాత్రునాయక్,వేణు నాయుడు,మాజీ కౌన్సిలర్స్ కాగితాల.లక్ష్మీనారాయణ,బండారు.కృష్ణ,ఉంగ్లం. తిరుమల్, నాగన్న యాదవ్,కంచ.రవి,గులాం ఖాదర్ ఖాన్, డేగ మహేశ్వర్ రెడ్డి, ఎల్లారెడ్డి, ఎద్దుల. సాయికుమార్,ప్రేమ్ నాథ్ రెడ్డి,స్టార్.రహీమ్,రమేష్ నాయక్,మతీన్,చిట్యాల.రాము, జోహెబ్ హుసేన్,నందిమల్ల. రమేష్,సేనాపతి ,ఇమ్రాన్, నందిమల్ల.రమేష్,మహేశ్వర్ రెడ్డి, బాగ్యరాజ్,బెంగాలీ.రఘు,గంధం.విజయ్,నదిమల్ల.సుబ్బు, ఆరీఫ్, ప్రేమ్ కుమార్, ముని కుమార్ ,సత్తి, వజ్రాల.రమేష్,తదితరులు పాల్గొన్నారు.



## పులివెందులలో 45 సంవత్సరాల తర్వాత

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

పులివెందులలో 45 సంవత్సరాల తర్వాతప్రజాస్వామ్యం గేలిచిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థి డిపాజిట్ కోల్పోవడమే నిదర్శనమని డీసీసీబీ చైర్మన్మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు పులివెందుల ఒంటిమిట్ట మండలాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించిన పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు

పులివెందుల జడ్పిటిసి స్థానంలో టిడిపి అభ్యర్థి లతా రెడ్డి 6050 ఓట్లు మెజార్టీతో విజయం సాధించారని తెలిపారు అలాగేఒంటిమిట్ట జెడ్పిటిసి స్థానంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కృష్ణరెడ్డి 6267 ఓట్ల మెజార్టీతో విజయం సాధించినట్టు సూర్య నారాయణ రెడ్డి తెలిపారుపులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచిందిఅహంకారానికి అభివృద్ధికి జరిగిన ఎన్నికలు మన విజయం సాధించిన పులివెందల ఒంటిమిట్ట జడ్పిటిసి అభ్యర్థులు పులివెందులలో డిపాజిట్లు కోల్పోయిన వైసీపీ అభ్యర్థి పులివెందుల కోట బద్దలైంది ఒంటిమిట్ట ,పులివెందుల జడ్పిటిసి ఉపఎన్నికలు అహంకారానికి అభివృద్ధికి మధ్య జరిగిన ఎన్నికలనీ పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచిందని పులివెందుల కోట బద్దలైందని పులివెందుల వైసిపి అభ్యర్థి డిపాజిట్లు కోల్పోవడం జగన్మోహన్ రెడ్డి అహంకారానికి పరాకాష్ట అని ఆయన అన్నారు బద్వేల్ లోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పులివెందులలో జగన్ ది బలుపు అనుకున్నామని కానీ అది వాపు అని ఎన్నికలతో తెలిసిపోయిందని ఆయన ఎద్దేవ చేశారు.

# ఇచ్చిన హామీ ప్రకారం ఆగస్టు 15వ తేదీనాడే మహిళలకు అందుబాటులోకి ఉచిత బస్సు ప్రయాణం















## ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.. రాష్ట్ర మంత్రి టి.జి భరత్

## కర్నూలు ఆర్టీసీ బస్టాండులో స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన మంత్రి టి.జి భరత్

**కర్నూలు, ఆగస్టు 15**

:ఎన్ని కష్టాలు ఉన్నా, ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాట నెరవేర్చాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు ఆగస్టు 15వ తేదీనాడే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు..శు క్రవారం కర్నూలు ఆర్టీసీ బస్టాండులో స్త్రీ శక్తి పథకాన్ని మంత్రి టి.జి భరత్ ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు..9వ నంబర్ ప్లాట్ ఫాం వద్ద బస్సుకు పూజ చేసి, స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించారు.. బస్టాండు నుండి కలెక్టరేట్ వరకు, అక్కడి నుండి తిరిగి మళ్లీ బస్టాండు వరకు మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యే, కుడా చైర్మన్ తదితరులు బస్సులో ప్రయాణించారు. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ టికెట్లను అందచేశారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులున్నా, సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు అందిస్తున్నాం అని తెలిపారు. రాష్ట్రంలో దాదాపుగా 12 వేల 500 బస్సులు ఉంటే 8 వేల 500 బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయొచ్చు అన్నారు.. ఈ పథకం కింద రాష్ట్రానికి దాదాపుగా 2 వేల కోట్ల రూపాయలు భారం పడుతుందన్నారు.. ఎన్ని కష్టాలు ఉన్నా, ఎన్ని ఇబ్బందులు ఉన్నా, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఇచ్చిన మాట నెరవేర్చాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి ఈరోజు ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు..తెలంగాణలో, కర్ణాటకలో, తమిళనాడులో ఈ పథకం బాగా విజయవంతమైన పథకం అన్నారు.. మహిళలు సంతోషంగా రాష్ట్రంలో ఉండే కొత్త ప్రదేశాలు, చారిత్రక ప్రదేశాలకు వెళ్ళేదానికి ఆస్కారం ఉంటుందన్నారు.. అదే విధంగా వ్యాపార పరంగా కూడా ఏమైనా తెలుసుకోవాలంటే ఉపయోగకరంగా ఉంటుందన్నారు.. సూపర్ సిక్స్ పథకాలలో ఇచ్చిన హామీలు అన్నిటిని అమలు చేయడం జరిగిందన్నారు.. పి 4 పాలసీ కింద జిల్లాకు కేటాయించిన బంగారు కుటుంబాల లక్ష్యాలను పూర్తి చేసి మార్గదర్శకుల దత్తత ప్రక్రియ కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు... ఇటీవల ముఖ్యమంత్రి వెంట సింగపూర్ పర్యటనకి వెళ్లడం జరిగిందని, చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం చూసి సింగపూర్ దేశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సపోర్ట్ చేస్తామని చెప్పడం జరిగిందన్నారు.. పరిశ్రమల పరంగా దాదాపు 10 లక్షల కోట్ల పెట్టుబడులు కన్ఫర్మ్ అవ్వడం జరుగుతోందని, వీటి వల్ల మరిన్ని ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు..ఓర్వకల్లు లో కూడా ఈ మధ్య కాలంలో రిలయన్స్ కంపెనీ దాదాపుగా 1600 కోట్ల రూపాయలతో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధం అయ్యారన్నారు... ఇప్పటికే ఉన్న జై రాజ్ స్టీల్ ప్లాంట్ కూడా మరింత విస్తరించాలని చూస్తున్నారని మంత్రి వివరించారు..జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగా సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా స్త్రీ శక్తి పథకాన్ని ఈరోజు ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు.. స్త్రీ శక్తి పథకం కింద ఆంధ్రప్రదేశ్ లో ఉన్న మహిళలందరికీ, ట్రాన్స్ జెండర్ లు అందరికి కూడా నిర్దేశించినటువంటి బస్సులలో ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉంటుందన్నారు... మన జిల్లాలో 390 బస్సులు ఉంటే అందులో 270 బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సుల్లో స్త్రీలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చునన్నారు...ఇందు కోసం ఒక్క కర్నూలు జిల్లాలోనే ప్రతి రోజు రూ.62 లక్షలు ఖర్చు అవుతుందన్నారు.. ఈ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు..పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ సూపర్ సిక్స్‌లో హామీ ఇచ్చిన మేరకు 'స్త్రీ శక్తి' పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజున ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.. ఇప్పటికే ఇచ్చిన హామీలన్నిటిని 90% పూర్తి చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.. మహిళా సాధికారత మరియు స్వావలంబన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఎన్నో కార్యక్రమాలను చేపట్టారన్నారు. గతంలో డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలను వారి కాళ్ళ మీద వారు నిలబడే విధంగా చేశారని, అదే విధంగా ఇప్పుడు దీపం 2.0 ద్వారా ఉచితంగా గ్యాస్ సిలిండర్లను అందించి వంటింటి కష్టాలు తీర్చారన్నారు.. ఇటువంటి కార్యక్రమాలు మహిళల ఆర్థిక స్థైర్యాన్ని, స్వావలంబనను ప్రోత్సహించాయన్నారు. అదే విధంగా, 'తల్లికి వందనం' పథకం ద్వారా తల్లులు తమ పిల్లల చదువులకు ఆర్థిక భారం లేకుండా చూసేందుకు, మరియు 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.మహిళల సాధికారత, సంక్షేమం మరియు రాష్ట్ర అభివృద్ధి కోసం మా ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోందన్నారు.. . ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.

ఈ పథకం కోసం ప్రభుత్వం సంవత్సరానికి రూ. 1,942 కోట్లు, రోజుకు సుమారు రూ. 62 లక్షలు ఖర్చు చేస్తుందన్నారు.... ఈ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని రాష్ట్రంలోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, రాబోయే కాలంలో ఈ ప్రభుత్వం మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రప్రభుత్వం కొనసాగిస్తుందని తెలిపారు.కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల మనసు గెలుచుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "సూపర్ సిక్స్"లో మరో హామీని నేడు నెరవేర్చారన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు ఎక్కడైనా స్వేచ్ఛగా, భయాందోళనలేకుండా, ఎలాంటి ఖర్చు లేకుండా ప్రయాణించే అవకాశం పొందుతారని తెలిపారు. ప్రతిరోజు

రూ.62 లక్షల వ్యయం ఈ పథకానికి ప్రభుత్వం భరిస్తుందని, అయితే ఈ భారం రాష్ట్ర ఖజానాపై పడినప్పటికీ, మహిళల కుటుంబాల ఆర్థిక స్థిరత్వం కోసం ప్రభుత్వం వెనుకాడటం లేదని పేర్కొన్నారు. మహిళల భద్రత, సౌలభ్యం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి తీసుకుంటున్న ప్రతి నిర్ణయం చరిత్రలో నిలుస్తుందన్నారు. స్త్రీ శక్తి' పథకం కేవలం ప్రయాణ సౌకర్యం కాదు, ఇది మహిళా

శక్తివంతానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రజల కోసం, అభివృద్ధి కోసం, ఉద్యోగాల కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న విధానాలు రాష్ట్రానికి పరిశ్రమలు తెస్తూ, యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పార్వతమ్మ, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు..



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,